నేటి దినపత్రిక
18వ వసంతంలోకి..
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
బుధవారం 30 అక్టోబరు 2024


## నేడు ఒంగోలుకు ఇన్‌ఛార్జి మంత్రి ఆనం రాక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేడు ఒంగోలు నగరానికి రానున్నారు. బుధవారం ఉదయం 10 గంటలకు ఎన్డీయే కూటమి నాయకులతో సమన్వయ కమిటీ సమావేశ కార్యక్రమాన్ని భాగ్యనగర్‌లోని 3వలైన్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ప్రకటన ద్వారా తెలియజేశారు. జిల్లా ఇంచార్జ్ అధ్యక్షతన జరిగే ఈ సమన్వయ కమిటీ సమావేశ కార్యక్రమానికి స్థానిక మంత్రి, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జ్‌లు, తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ముఖ్య నాయకులు అందరూ తప్పక పాల్గొనవల్సిందిగా నూకసాని బాలాజీ విజ్ఞప్తి చేశారు.

# ప్రకాశం జీవనాడి వెలిగొండ







- త్వరలోనే పూర్తి చేసేలా ప్రణాళిక రూపకల్పన
- ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం
- షెడ్యూల్ ప్రకారం ప్రాజెక్టు పనులు ముమ్మరం
- గత పాలకుల నిర్లక్ష్యంతోనే అసంపూర్తిగా పనులు
- పూర్తికాని ప్రాజెక్టును జగన్ ప్రారంభించడం హాస్యాస్పదం
- సీఎం చంద్రబాబు చేతులమీదుగా ప్రాజెక్టు ప్రారంభిస్తాం
- ప్రజలకు సాగు, తాగునీటి ఇబ్బందులను తొలగిస్తాం
- రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు
- జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి ప్రాజెక్టు సందర్శన
- ప్రాజెక్టు ప్రాంతానికి ద్విచక్రవాహనాలపై వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా జీవనాడి వెలిగొండ ప్రాజెక్టును ప్రాధ్యాన్యతా క్రమంలో త్వరలో పూర్తి చేసి జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడం జరుగుతుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు, ప్రకాశం ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, శాసన సభ్యులు, వివిధ కార్పొరేషన్స్ చైర్మన్లతో కలసి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు సందర్శించిన అనంతరం మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత ప్రాజెక్ట్‌లో పోలవరం ప్రాజెక్ట్ తరువాత వెలుగొండ ప్రాజెక్ట్ అన్నారు. వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్-1లో హెడ్ వర్క్స్, రెండు టన్నెల్స్, ఫీడర్ ఛానెల్, లైనింగ్ వంటి నిలిచిన పోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేలా షెడ్యూల్‌ను ఖరారు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. అందులో భాగంగానే

మిగతా 3లో




4 లో...

## విద్యార్థుల్లో సాంకేతికతను వెలికితీయాలి: మంత్రి స్వామి



3 లో...

## సమాజ శ్రేయస్సు కోసం రక్తదానంలో ముందుండాలి: ఎస్పీ ఏఆర్ దామోదర్ పిలుపు

## పెట్టుబడులే లక్ష్యంగా లోకేష్ విదేశీ పర్యటన

### రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం: డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అమెరికాలో పర్యటిస్తున్నారని, నిర్విరామంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయటం అభినందనీయమని, దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. నారా లోకేష్ అమెరికా పర్యటన అవిశ్రాంతంగా కొనసాగుతోందని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల, శాన్ ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో పాటు అనేక ప్రముఖ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయి, ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావలసిందిగా నారా లోకేష్ కోరారన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి లోకేష్ శాయశక్తులా ప్రయత్నిస్తున్నారన్నారు. గతంలో కూడా చంద్రబాబునాయుడు ఇలానే ప్రపంచ వ్యాప్తంగా పర్యటించి అనేక పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొని రాగలిగారని, హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవని, చంద్రబాబు నాయుడు తీవ్ర కృషి తోనే నేడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించారని, త్వరలోనే అమరావతి కుడా దేశంలోనే నెంబర్ 1 రాష్ట్రంగా తయారు చేస్తారన్న నమ్మకం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉందన్నారు. ఆ దిశగానే చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ లు ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో వేగంగా అభివృద్ధి, సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారని, కాని ఇవేమి పట్టని జగన్ రెడ్డి, ఆ పార్టీ నేతలు మాత్రం తల్లికి, చెల్లికి అన్యాయం చేసారని, మీడియా ఎదుట వై.యస్ షర్మిల కంటనీరు పెట్టుకుంటే, దాని నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చడానికి వారి కుటుంబ సమస్యను చంద్రబాబుకు అంటగట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నారని డాక్టర్ లక్ష్మి అన్నారు.

## కార్తీక్ మాసం ఏర్పాట్లు, డంపింగ్ యార్డ్ పరిశీలన చేసిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలోని సూర్యలంక రోడ్డు ను మునిసిపల్ కమిషనర్ జి.రఘు నాథ రెడ్డి పరిశీలించారు. కార్తీక మాసం సందర్భంగా పుణ్యస్నానాలు ఆచరించడానికి వచ్చే భక్తుల వాహన ముల రాక పోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్డుకు ఇరు వైపులా చదును చేయు పనులను సిబ్బందితో కలిసి పరి శీలించారు. కార్తీక మాసం అన్ని రోజులు ప్రధాన రోడ్ల నం దు ఎక్కడ కూడాను పారిశుధ్య విషయంలో అలస త్వం వహించకూడదని సిబ్బందికి సూచించారు. జమ్ము లపా లెం రోడ్డులోని డంపింగ్ యార్డ్ పరిశీలించారు. శాని టరీ ఇన్స్పెక్టర్లు డి.శ్రీని వాసరావు, సి.హెచ్ కరుణ,ెంవె న్యూ ఇన్స్పెక్టర్లు, షేక్.ఇ మామ్, శివరామకృష్ణ పాల్గొన్నా రు.

## ద్విశతాబ్ది ఉత్సవాల కరపత్రిక ఆవిష్కరణ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బారక్ పూర్ తిరుగుబాటు ద్విశతాబ్ది ఉత్సవాలను నవంబర్ 2వ తేదీ ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగు తుం ది.ఈ ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను మంగళ వారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ 1824 లో బ్రిటీష్ అధికారుల పై భారతీయ సిపాయిలు చేసిన తిరుగుబాటు చారిత్రా త్మకమైనది. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి నాగమణి, అధ్యాపకులు ఏవి రమణారావు, పద్మజ, సుశీలావతి, సునీత, గౌరీ, భాస్కర రావులు పాల్గొన్నారు.

## ఉచిత సైకిళ్ళు పంపిణీ చేసిన రోటరీ క్లబ్



బాపట్ల, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ నార్త్ వెల్జన్ బాలికలకు సైకిల్ పంపిణీ ప్రాజెక్ట్ వారి సౌజ న్యంతో మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల నందు పట్టణంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల నుండి పేద బాలికా విద్యార్థినీ లకు ఐదు సైకిళ్లను పంపిణీ చేశారు. రోటరీ కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆప్ హైద రాబాద్ నార్త్ వెల్జన్ బాలికలకు సైకిళ్ళు పంపిణీ ప్రాజెక్ట్ వారి సౌజన్యంతో బాపట్ల పట్టణంలో బాలికా విద్యార్థినిల కు ఉచిత సైకిళ్లు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రోటరీ అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్త, సర్వీస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, రోటరీ సీనియర్ సభ్యులు బుర్లే రామ సుబ్బారావు, తోటకృష్ణ, బాలికా విద్యా ర్థినిలు వారి తల్లిద ండ్రులు పాల్గొన్నారు.

## హెచ్ ఎం రత్నశ్రీ సేవలు అభినందనీయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: పాఠశాల ఉన్నతికి కృషి చేసిన రత్నశ్రీ సేవలు అభినందనీయమని విద్యా కమిటీ చైర్మన్ సుస్మిత అన్నారు. కర్లపాలెం మండలం పెదగోల్లపాలెం జడ్పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న రత్నశ్రీకి సన్మాన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల హెచ్ ఎంలు, గ్రామస్తులు,ఉపాధ్యాయులు శాలువా పులమాలలతో ఘనంగా సన్మానించి రత్నశ్రీ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్వర్ణ వేణుమాధవ్, పి.విజయభాస్కరరెడ్డి,పి.వెంకటరాజు, కె.శ్రీనివాసరావు, అపర్ణ ఉపాధ్యాయులు మల్లిఖార్జు నరెడ్డి,నాగరాజు, ఐ. శ్రీరామకృష్ణ, నక్కా సంతోష్, దత్తు, మాధవి, అదంబి, సుజా త, పి డి నాగమల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నీటి సంఘాల ఎన్నికల్లో ఓటు హక్కు: జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: నీటి సంఘాల ఎన్నికలు నవంబర్ 20వ తేదీన నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ఆర్ డి ఓ లు, తహసిల్దార్లతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 92 నీటి సంఘాలు ఉండగా, వాటి పరిధిలో మరో 114 టీసీ (టెరిటోరియల్ కానిస్టెన్సీ) కాల్వలు ఉన్నాయన్నారు. వాటి పరిధిలోని రైతులందరికీ ఓటు హక్కు ఉందన్నారు. నీటి తీరువా చెల్లింపుధారులందరికీ ఓటు హక్కు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. నవంబర్ ఆరో తేదీ నుంచి 10వ తేదీ లోగా ఓటు హక్కు దరఖాస్తులు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. తక్షణమే ఓటర్ల జాబితా పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13వ తేదీన సాగునీటి సంఘాల ఎన్నికల కొరకు ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామన్నారు. నవంబర్ 20వ తేదీన ఎన్నికలు ఉంటాయని, సమర్థంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ డి ఓ లు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీ లందరికీ కచ్చితంగా ఆధార్ కార్డులు జారీ చేయాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఎస్టీ లందరికీ ఆధార్ కార్డులు ఇవ్వా లని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఆధార్ కార్డులు లేని ఎస్టీలు 3,299 మంది ఉన్నట్లు సర్వేలో గుర్తించామ న్నారు. ఈనెల 25వ తేదీ నాటికి 89 మందికి కార్డులు ఇప్పిం చామని తెలిపారు. మిగిలిన వారికి తక్షణమే కార్డులు వచ్చే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని ఇనామ్ ఎస్టేట్ భూముల సమస్యను పరిష్కరించాలని ఆయన తెలిపారు. చీరాల, మార్టూరు, సంతమాగులూరు, పర్చూరు, బల్లికురవ మండలాల లోని ఇనామ్ భూముల సర్వే ప్రక్రి య త్వరగా ముగించాలని, రైతు వారి పట్టాలు ఇవ్వడానికి తహసి ల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆయ న పలు సూచనలు చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్‌డిఓలు, తహసి ల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షారంభం కార్యక్రమంలో పలు అంశాలపై ప్రేరణ చర్చ




బాపట్ల, మేజర్‌న్యూస్: ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యా లయం,డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశా లలో అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు దీక్షా రంభం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ప్రముఖ పరిశీలనాత్మక మనస్తత్వవేత్త పిన్నబోయిన శ్రీమన్నా రాయణ చే మంగళవారం ఉదయం ప్రేరణా చర్చ నిర్వహిం చారు. విద్యార్థులకు జీవితంలో ఎదుగుదలకు కావాల్సిన ముఖ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. మనిషి నిద్ర లేచిన దగ్గర నుండి తిరిగి నిద్రపోయే వరకు ధ్యానం లో ఉండి పని చేయాలి, ధ్యానం అంటే చేసే పని పైన ధ్యాస, నిరంతరం ధ్యానం తో ధ్యాస పెట్టి పని చేయాలి అని, అదే విధంగా సమయపాలన, నైపుణ్యం, క్రమశిక్షణ, ప్రతిరోజు కొత్త విషయాలను నేర్చుకోవడం అలవాటు చేసుకునే మొదలగు అంశాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ ప్రాసెసింగ్, అనుబంధ రంగాలలో ఆవిష్కరణలు, ప్రారంభ అవకాశాలపై, ఆహార నిపుణుడిగా విద్యార్థుల బాధ్యతలను మొదలగు విషయాలను విద్యార్థులకు తెలియచేశారు. కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఓ. ఏ. ఎం. డాక్టర్ యన్. వినోద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోధనా, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు దరఖాస్తు చేసుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: కృష్ణ- గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎన్నికలకు పట్టభద్రులందరూ దరఖాస్తు చేసుకోవాలని తెలు గుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ పిలుపుని చ్చారు. పట్టణంలోని శ్రీ ఏబీఆర్ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కృష్ణ - గుంటూరు జిల్లాల ఉమ్మడి అభ్యర్థిగా మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. పట్ట భద్రులు అందరూ ఓటర్లుగా నమోదు చేసుకొని ఆల పాటి రాజేంద్రప్రసాద్ విజయానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. గ్రాడ్యుయేట్ అభ్యర్థుల లను ఓటర్లుగా నమోదు చేసే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకొని ఓటర్ నమోదు ప్రక్రి యను వేగవంతం చేయాలని సూచించారు. నియోజ కవర్గంలో ఉన్న ఓటర్లంతా దరఖాస్తు చేసుకునేలాగా ఆయా ప్రాంతాల గ్రాడ్యుయేట్లు చొరవ తీసుకోవాలని కోరారు. నవంబర్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. గత ఎన్నికల జాబితా లేదని, ప్రస్తు తం అందరూ నూతనంగా దరఖాస్తు చేసుకోవాలనే విష యాన్ని ఓటర్లకు తెలియజేసి చైతన్యపరిచారు. కార్యక్రమం లో కార్యాలయ వ్యక్తిగత సహాయకులు ధర్మతేజ, వివిధ కళాశాలలు చెందిన అధ్యాపకులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో వైద్య శిబిరం



బాపట్ల, మేజర్‌న్యూస్: మనం దానం చేసే రక్తం మరొకరికి పునర్జన్మ నిస్తుందని అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 28 సోమవారం బాపట్ల జిల్లా ఏఆర్ కార్యాలయ ఆవరణలో పోలీస్ సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజల కొరకు ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని అడిషనల్ ఎస్పీ విఠలేశ్వర్ ప్రారంభించారు. వైద్య శిబిరంలో చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ హక్, దంత వైద్య నిపుణులు అబ్రహం బ్లేస్సి, జనరల్ మెడిసిన్ లో నిపుణులు జాన్ పాల్, హృద్రోగ చికిత్స నిపుణు లు శ్రీకాంత్, కంటి వైద్య నిపుణులు వెంకట్, ఇ.ఎన్.టి నిపు ణులు ఫిరోజ్ అన్వర్ తదితరులు వారి సిబ్బంది పాల్గొన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పోలీసులు, కు టుంబ సభ్యులు 103 మంది వైద్య పరీక్షలు చేయిం చుకున్నారు. బాపట్ల ఏరియా వైద్యశాల బ్లడ్ సెంటర్, రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బాపట్ల వారి సహకారంతో రక్తదాన శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు. 50 మంది రక్తదానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి చంద్ర మోహన్, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేయిర్ ఆర్.ఐ శ్రీనివాస రెడ్డి, బాపట్ల పట్టణ సిఐ అహ్మద్ జానీ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం బాపట్ల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నారాయణ బట్టు ఏ ఆర్ డిఎస్పి చంద్రమో హన్ కు దేవుని చిత్రపటం అందించారు.

## బాపట్ల రోటరీ క్లబ్ కు ధన్యవాదాలు: వై సత్యవతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం ఏ వి వి హై స్కూల్ నందు విద్యార్థుల తాగునీరు సౌకర్యార్థం 5 కూ ల్ క్యాన్లు బాపట్ల రోటరీ క్లబ్ వారు అందజేసినందుకు పాఠశాల సిబ్బంది వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు వై సత్యవతి, పురం సాంబశివ రావు తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్కీడ్రా ద్వారా దీపావళి బాణాసంచా షాపులు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ము న్సిపల్ హై స్కూల్ ఆవరణలో దీపావళి బాణసంచా అమ్మకాలు చేసుకొనుటకు 35 మంది అభ్యర్థులు షాపుల కొరకు దరఖాస్తు చేసుకోగ లక్కీ డ్రా ద్వారా అధి కారులు విక్రయదారులకు షాపుల ను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో ము న్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, త హసీల్దార్ సలీమ, పట్టణ సీఐ అహ్మద్ జానీ, అగ్నిమాపక అధికారి వెంకటేశ్వర రావు, మునాఫ్, టిడిపి పట్టణ అధ్యక్షు లు గొల్లపల్ల శ్రీను పాల్గొన్నారు.

## సంక్షిప్త సవరణ ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల



బాపట్ల, మేజర్‌న్యూస్: సంక్షిప్త సవరణ ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు మంగళవారం స్థానిక కలెక్టరేట్లో రాజకీ య పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడు దల చేశారు. ముసాయిదా ఓటర్ల జాబి తా ప్రతులను గుర్తింపు పొందిన రాజకీ య పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ముసాయిదా ఓటర్ల జాబితా కలెక్టరేట్, అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్వో కార్యా లయాలలో ఉంటుందని, ప్రజలు అక్క డకు వెళ్లి పరిశీలించుకోవచ్చన్నారు. జాబి తాపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులు చేయవచ్చన్నారు. నమోదైన ఫిర్యాదు లను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామ న్నారు. ఓటు హక్కు లేని వారంతా అర్జీ లు సమర్పించవచ్చని, ఓటు హక్కు లేని పక్షంలో వారంతా రేపటి నుంచి నవం బర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు చేసు కోవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాల న్నారు. ఎన్నికల విభాగం ఇంచార్జ్ పర్య వేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీల నాయకులు రామకృష్ణ, కోటేశ్వరరావు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కేసుల్లో బాధితుల అకౌంట్లో రిలీఫ్ జమ చేయించాలి



**రిలీఫ్ కోసం రూ 4.45కోట్లు కావాలని ప్రభుత్వానికి లేఖ రాయండి**

**నూతన డిఆర్ఓ ఓబులేసుతో దళిత నేత నీలం నాగేంద్ర**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బిల్లుల్ని క్లియర్ చేయించి, ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితుల అకౌంట్లో రిలీఫ్ జమ చేయించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు నూతన డిఆర్ఓ ఓబులేసును కోరారు. జిల్లాకు నూతన డిఆర్ఓ గా నియమితులైన ఓబులేసును నీలం నాగేంద్రరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగేంద్ర ఎస్సీ ఎస్టీ రిలీఫ్ పెండింగ్ ఫైళ్ళ గురించి, రిలీఫ్ మంజూరులో జరుగుతున్న జాప్యం గురించి డీఆర్ఓతో చర్చించారు. జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు రిలీఫ్ చెల్లించాలంటే సుమారు 5 కోట్ల రూపాయల గ్రాంట్ అవసరమని నాగేంద్ర డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం కేవలం 55.61 లక్షల రూపాయలు మాత్రమే రిలీజ్ చేసిందని, ఈ డబ్బుతో 2022లో నమోదైన అన్ని ఎస్సీ ఎస్టీ కేసుల్లో, కేవలం ఎఫ్ఐఆర్ స్టేజి వరకే రిలీఫ్ ఇచ్చే పరిస్థితి కూడా లేదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్ సరిపోదన్నారు. అందుకే తాను నేరం జరిగిన తేదీని బట్టి సీనియార్టీ లెక్కించి బాధితులకు రిలీఫ్ ఇవ్వాలని సూచించానన్నారు. ఎస్సీ ఎస్టీ కేసు విచారించే విచారణ అధికారి అయిన డి.ఎస్.పి సదరు కేసులో బాధితుల లిస్టు ఎస్పీ కార్యాలయం ద్వారా కలెక్టరేట్కు పంపిస్తే, కలెక్టరేట్ అధికారులు డీఎస్పీ పంపిన లిస్టుని వెరిఫై చేసి నివేదిక ఇవ్వాలని కేసుతో సంబంధం లేని ఆర్డిఓ, సబ్ ఇన్స్పెక్టర్లకు లెటర్ పెడుతున్నారని నాగేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన డిఆర్ఓ ఓబులేసు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ కేసుల్లో బాధితులకు త్వరగా రిలీఫ్ వచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

అలాగే జిల్లాలో నమోదైన ఎస్సీ ఎస్టీ కేసుల స్టేటస్ గురించి సి సెక్షన్ సూపర్డెంట్ నుండి కేసు వారి ప్రగతిపై నివేదిక తెప్పించుకొని, కలెక్టరేట్ స్థాయిలో జాప్యం జరగకుండా చూస్తానన్నారు. డిఆర్ఓ ను కలిసిన వారిలో గిరిజన నాయకులు గంట సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## ఉత్తమ పోలీసులకు ఘనంగా సన్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: పోలీస్‌స్టేషన్ పరిధిలో బాధ్యతగా సేవలు నిర్వహించే పోలీసులకు ఘనంగా సన్మానించడం జరిగింది. మంగళవారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతాజీ అంబేద్కర్ గ్రూప్ వారిచే పోలీస్ సిబ్బందికి ఘన సన్మానం. చేశారు. కొత్తపట్నం పోలీస్ సిబ్బందికి (సివిల్) నుండి ఇద్దరినీ కొక్కిలిగడ్డ పాండురంగారావు హెడ్ కానిస్టేబుల్ తురిమెళ్ళ సుకన్య కానిస్టేబుల్ మెరైన్ పోలీస్ స్టేషన్ నుండి పులుగు రామిరెడ్డి హెడ్ కానిస్టేబుల్,కోడూరి లక్ష్మణ్ హెూంగార్డ్ తీరప్రాంత గస్తీపోలీస్, దండు ప్రోలు వెంకటకృష్ణ హెూంగార్డ్ తీర ప్రాంతగస్తీ దళం, సచివాలయం 1 నుండి చింతల చెరువు లక్ష్మీ ప్రతీక మహిళా పోలీసులను వారి ఉత్తమ సేవలను గుర్తించి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సాయి కిషోర్ స్టాఫ్ సెక్రటరీ హరిబాబు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొనిజేటి వెంకట శేషారావు, జిల్లా ట్రెజరర్ పర్రె వెంకట్రావు, గైడ్స్ కెప్టెన్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి సిహెచ్ కోటేశ్వరరావు, ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు మాట్లాడుతూ మనం ప్రశాంతంగా ఉన్నామంటే, పోలీస్ సిబ్బంది రాత్రనకా పగలనకా వారి చేస్తున్న సేవలు కారణం, తీర ప్రాంత పోలీస్ వారు మరి కొత్తపట్నం తీర ప్రాంతంలో సముద్రంలో మునిగి పోతున్న వందమంది ప్రాణాలు కాపాడారని, నిరంతరము తీర ప్రాంతం గస్తీ చేస్తూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా తీర ప్రాంతాన్ని కాపాడుతున్నారు అని వారి సేవలను కొనియాడారు.

# సమాజ శ్రేయస్సు కోసం రక్తదానంలో ముందుండాలి: ఎస్పీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పిలుపునిచ్చారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కిమ్స్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మంగళవారం రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు పోలీస్ స్టేషన్ పరిధిలో పనిచేసే పలువురు పోలీస్ అధికారులు, సిబ్బంది, ఉద్యోగులు, విద్యార్థులు, ప్రజలు సుమారు 500 మంది వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు, రక్షణ, శాంతియుత వాతావరణానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాల స్ఫూర్తితో అన్ని సబ్- డివిజన్ల పరిధిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, రోడ్డు ప్రమాదాలు, కాన్పులు, ప్రాణాంతకరమైన వ్యాధులు మరియు ఇతర ప్రాణాపాయస్థితిలో సరైన సమయానికి రక్తం లభించక చాలా మంది మరణిస్తున్నారని, అందువల్ల అత్యవసర సమయాల్లో మనం రక్తదానం చేస్తే ప్రాణ దానం చేసినట్లేనని, కావున సమాజ శ్రేయస్సు కొరకు మనమంతా రక్తదానం చేయుటలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్ బాబు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు, ఎఆర్ డిఎస్పీ చంద్ర శేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భానుమతి, డాక్టర్లు సుబ్బారావు, లియాహుల్లాన్, సింధూర, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండు రంగా రావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, ఆర్ఐలు రమేష్ కృష్ణన్, రమణారెడ్డి, సీతారామరెడ్డి, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తాం

**– చీరాల ఆర్‌డిఓ చంద్రశేఖరనాయుడు**



అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని సత్వరమే పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పని చేస్తుందని చీరాల ఆర్డీవో చంద్రశేఖరనాయుడు అన్నారు. మంగళవారం అద్దంకి రెవిన్యూ కార్యాలయం వద్ద ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. శింగరకొండ క్షేత్రం వద్ద పందుల సంచారం పెరిగిందని, అదేమని ప్రశ్నిస్తే బెదిరిస్తున్నారంటూ స్థానికులు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. పట్టణానికి చెందిన వృద్ధురాలికి చెందిన భూమికి సంబందించి పూర్తి విస్తీర్ణం అంతర్జాలంలో కనిపించడం లేదంటూ వినతిపత్రాన్ని సమర్పించారు. ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా అద్దంకి వచ్చిన ఆర్డిఓ తూమాటి చంద్రశేఖర నాయుడుకి తహసీల్దార్ జీ. శ్రీచరణ్, ఆర్ఎస్ఐ రామారావు(శంకర్) స్వాగతం పలికారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**మున్సిపల్ మాస్టర్ పాయింట్‌లో కార్మికుల నిరసన**

అద్దంకి మేజర్‌న్యూస్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అద్దంకి మున్సిపల్ మాస్టర్ పాయింట్ లో ధర్నా చేసి నిరసన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఆఫీసుల వద్ద నిరసన కార్యక్రమంలో భాగంగా మంగళవారం అద్దంకి మున్సిపల్ కార్మికులు నిరసన తెలిపారు. పని భారం తగ్గించాలని పట్టణం విస్తీర్ణకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి పని భారం తగ్గించాలని ప్రధానమైన డిమాండ్ తో



ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పనిముట్లు, రక్షణ పరికరాలు, భద్రత సౌకర్యాలు కల్పించాలని. పీఎఫ్, ఈ ఎస్ఐ లోపాలు సరిదిద్దాలని, వాహనాలు మరమ్మత్తులు చేయాలని, ఇంజనీరింగ్ క్లాస్ డ్రైవర్లు జీవో నెంబర్ 36 అమలు చేయాలన్నారు. కోవిడ్ కాలంలో తీసుకున్న కార్మికుల్ని ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు, గాలి భీష్మ, అద్దంకి మున్సిపల్ వర్కర్ సీనియర్ అధ్యక్షులు పి ఆదాం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే నాగేశ్వరరావు, డి వీరయ్య, సుబ్బయమ్మ, రాఘవయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ ను కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇవ్వటం జరిగింది.

## సస్య రక్షణ చర్యలపై రైతులకు అవగాహన



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో మంచికలపాడు మరియు పి. నాయుడు పాలెం గ్రామాల్లో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ననుసరించి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి భాస్కర్ మాట్లాడుతూ ప్రతి మంగళ , బుధవారాలలో రోజూకు రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తోంది కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. పచ్చి రొట్ట పైరుల వలన కలిగే ప్రయోజనాలు గురించి పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకొంటే కలిగే ప్రయోజనాలు, కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డ్ తీసుకోవాలని చూసించారు. వరి పంటలను పరిశీలించి పురుగులు మరియు తెగుళు పాటించవలిసిన నివారణ పద్దతులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అప్తమాలజీ క్విజ్‌లో విజేతలకు అభినందనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనవర్సిటీ జోనల్ సీఎంఈ కాన్ఫరెన్స్‌లో అప్తమాలజీ క్విజ్ విభాగంలో ఒంగోలు మెడికల్ కాలేజీ పీజీ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా. ఏ ఏడుకొండల రావు తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేట్లు డాక్టర్. ట్వింకిల్ పటేల్, డా.ఇ.నిఖిల, డా.బి.జాహ్నవి లు 27వ అక్టోబరు, 2024న జరిగిన జీజీహెచ్ గుంటూరులో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచారు. హెచ్‌వోడి ప్రో డా సత్యవతి మార్గదరశకత్వంలో ఈ విద్యార్థులు ప్రతిభ చూపారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ ఛాంబర్‌లో అభినందించారు.



# విద్యార్థుల్లో సాంకేతికతను వెలికితీయాలి






కొండేపి, మేజర్‌న్యూస్: డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న జోన్-స్థాయి సైన్స్ ఫెయిర్‌ను రెండు రోజులపాటు జరిగి మంగళవారం ముగింపు సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి స్వామి పాల్గొని విద్యార్థులకు రాబోయే తరంలో నేటి బాలబాలికలే రేపటి శాస్త్రవేత్తలు కావచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు సంగీత వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి, వేదికపై ఉన్న ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను గుర్తుచేశారు. విద్యార్థులందరూ సైన్స్ ఫెయిర్లో పాల్గొని మంచి భవిష్యత్తుతో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. తద్వారా శాస్త్రీయ ధృక్పధం పెరగడంతోపాటు భయం తొలగి వ్యక్తిత్వ వికాసం కూడా వస్తుందన్నారు విద్యార్థి దశలోనే అన్ని విధాలా మనోవికాసం సాధించాలని వారిలో స్ఫూర్తి నింపారు. ఉన్నత విద్యాభ్యాసం ద్వారా ఆర్థిక స్వాతంత్ర్యం కూడా లభిస్తుందన్నారు. బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక కార్యక్రమాలు కూడా రూపొందిస్తుందని టీచర్లు కూడా విద్యార్థులను తమ సొంత బిడ్డలుగానే భావించి ఆయా అంశాలపై వారికి అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు.

# పట్టపద్రుల ఓటర్ల దరఖాస్తు స్వీకరణ నవంబర్ 6న ముగింపు



బాపట్ల, మేజర్‌న్యూస్: గుంటూరు పరిధిలోని శాసన మండలి గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల నమోదు వేగంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నవంబర్ ఆరో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో 18 వేలమంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, వాటిని రద్దుచేసి కొత్తగా నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఆన్ లైన్ ద్వారా ప్రస్తుతం ఎనిమిది వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. మిగిలిన ఓటర్లంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నవంబర్ 23వ తేదీన గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలవుతుందన్నారు. డిసెంబర్ 9వ తేదీలోగా అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితాలో పేర్లు లేకపోతే నవంబర్ 28వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు పోలింగ్ బూత్ లలో జరుగుతాయన్నారు. నవంబర్ ఆరో తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. తదుపరి 2025 జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు సవ్యంగా చేపట్టాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్ డి ఓలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# సరదాగా సాగర్ కాలంలోకి దూకి యువకుడు గల్లంతు





దర్శి, మేజర్‌న్యూస్: ఈత సరదాతో సాగర్ కాలువలో దూకి యువకుడు గల్లంతు అయిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. దొనకొండ మండలం గుట్టమీద పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు తలమంచి అశోక్, బద్దుల శివకృష్ణ, కర్ణ వెంకటకృష్ణ దర్శి వచ్చి దర్శిలో తమ స్నేహితుడు లక్కాకుల వెంకటేశ్వర్లుతో కలిసి మద్యం తీసుకొని దర్శి పట్టణములో సామంతపూడి పోయే రోడ్లో ఉన్న సాగరకాల గట్టుపై పార్టీ చేసుకున్నారు. సాయంత్రం 05.20 గంటల సమయంలో మద్యం మత్తులో తలమంచి అశోక్ అనే యువకుడు నాకు ఈత వచ్చు సాగర్ కాలంలో దూకి ఈత కొడతాను అని సాగర్ కాలంలో దూకాడు. దూకిని చోట నీటి ప్రవాహం ఎక్కువగా ఉండి, లోతుగా ఉంది. ఇప్పుడు వరకు పైకి తేలలేదు. దరిశి ఎస్ఐ మురళీ తన సిబ్బందితో వెళ్లి సంఘటనా స్థలంలో విచారిస్తున్నారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ రైల్వే బోర్డు మెంబర్



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: పిట్టల వానిపాలెం మండలం చందోలు గ్రామంలో అంగరంగ వైభవంగా జరి గిన వివాహ మహోత్సవానికి పెళ్లికి కొన్ని అనివార్య కారణాలవల్ల రాలేక పోయినారు తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు మాజీ రైల్వే బోర్డు మెం బర్ ఎస్ ఎస్ మొహసిన్ నియాజ్ చందోలు వచ్చి షేక్ రహితు ల్లా-షేక్ బాజీ మున్ని దంపతులను కలసి వారికి పట్టు బట్టలు పెట్టి కొత్త దంపతులను ఆశీర్వది ంచారు.ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు షేక్ హుస్సేన్ ట దాదా), పిట్లవానిపాలెం క్లస్టర్ ఇంచార్జ్ శంక ర్ రెడ్డి సీనియర్ టిడిపి నాయకులు దరియా యూత్, లీడర్ జానీ, తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయ కులు ఆరిఫ్ పెళ్లి కొడుకు పెళ్లి కూతుర్ని ఆశీర్వదించటమైనది.

# ప్రమాదంలో దేవరపు హనుమంతరావు మృతి



పామూరు, మేజర్‌న్యూస్: అందరికీ తలలో నాలుకగా ఉంటూ అందరివాడైనాడు. విధి వక్రీకరించి ఇంటికి వెళ్లే రెప్పపాటు సమ యంలో మూగజీవాల రూపంలో మృత్యువు వచ్చింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ పారిశ్రామికవేత్త మండలంలోని నుచ్చుపొద గ్రామానికి చెందిన దేవరపు హను మం తరావు (71) ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తున్న సమీ పంలో జాతీయ రహదారిపై గేదెలు గుద్దడంతో ప్రమా దంలో మృతి చెందారు. మంగళవారం సాయం త్రం ద్విచక్ర వాహనంపై ఇంటికి కూత దూరంలో ఉన్న పెట్రో ల్ బంకులో పెట్రోల్ పోయించుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో నుచ్చుపొద గ్రామం లోని ఆయన నివాసం సమీపంలో జాతీయ రహదారిపై గేదెలు పొడుచు కుంటూ రెప్ప పాటు సమయంలో ఇంటికి వచ్చే సమయంలో మూగజీవాలు దేవరపు హనుమంతరావు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాయి. దాంతో ద్విచక్ర వాహనం నుంచి కింద పడి మృతి చెందారు. 108 వాహనంలో పామూరు పట్టణం లోని ప్రైవేట్ వైద్యశాలకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందారని వైద్యులు తెలిపారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. దేవరపు హనుమం తరావు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అములుకున్నాయి.

# సీసీ కెమెరాలదే కీలక పాత్ర: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: నేరాలు జరగడానికి అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలపై నిఘా ఉంచాలని, డ్రోన్ లను వినియోగించుకొని ఆ ప్రదేశాను నిశితంగా పరిశీలించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. అక్టోబర్ 29న మంగళవారం జిల్లా ఎస్పీ బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పి లతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, మహిళా సంబంధిత నేరాలు, దొంగతనం/దోపిడీ నేరాలు ఇతర పలు అంశాల గురించి సమీక్షించారు. దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, వాటి దర్యాప్తు సాగుతున్న తీరు గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో వున్నా కేసుల విచారణ వేగవంతం నిర్వహించాలని ఆదేశించారు. మహిళ సంబంధిత కేసుల విచారణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిసి కెమెరాల నిఘా ఉన్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, తద్వారా నేరాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇటీవల అనేక కేసులను చేదించడం జరిగిందన్నారు. నేరాలను దర్యాప్తు చేయడంలో సిసి కెమెరాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ళలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాలు జరగడానికి అవకాశం ఉండే నిర్మానుష్యమైన ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ నిఘా ఉంచాలన్నారు. డ్రోన్లను వినియోగించుకొని ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. దీపావళి పండుగ దగ్గరలో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. దీపావళి టపాసులు విక్రయించుకొనే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. ప్రతి దుకాణం దారుడు అగ్ని ప్రమాదాలు చోటు చేసుకోకుండా తగిన భద్రతా ప్రమాణాలు పాటించాలని, అగ్ని నిరోధక సిలెండర్లు, ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అనుమతి లేకుండా, నిబంధనలు పాటించకుండ దీపావళి టపాసుల విక్రయలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాణసంచా కాల్చే వారు రోడ్డలపై ఇతరులకు ఇబ్బంది కరంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని డిఎస్పీలను ఆదేశించారు. బాపట్ల డిఎస్పీ జి.రామాంజనే యులు, చీరాల డిఎస్పీ పి.జగ దీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రాహుల్ దేవ్ శర్మ, ఆదేశాల మేరకు ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కే శ్రీనివాసులు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా వారు ఇచ్చిన ఆదేశాల మేరకు బాపట్ల ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.గీతిక ప్రైవేటు మద్యం షాపుల లైసెన్సీలతో బాపట్ల ఎక్సైజ్ స్టేషన్ నందు సమావేశం నిర్వహించారు. అనధికార మద్యం విక్రయాలు ఎక్కడ కూడా అమ్మటం చేయరాదు అని ఎక్కడ కూడా మద్యం బెల్ట్ దుకాణాలు నడపరాదు. ఎవరైనా ప్రైవేట్ మద్యం దుకాణాదారుడు బెల్ట్ షాపులను నడిపినచో వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వారిని అరెస్టు చేసి షాపు లైసెన్సును రద్దు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. ప్రైవేటు మద్యం షాపు నిర్వాహకులు బాటిల్ పై ముద్రించిన ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధరకే మద్యాన్ని విక్రయించాలి.లేనిచో కేసులు నమోదు చేసి మద్యం షాపు లైసెన్స్ రద్దు చేయబడుతుంది.ప్రభుత్వానికి సుంకం చెల్లించని అనధికార మద్యం (ఎన్‌డిపిఎల్), నాటు సారాయి లను పూర్తిగా నిర్మూలించాలి అని సమాచారం తెలిసినవారు బాపట్ల, ఎక్సైజ్ స్టేషన్ నందు తెలియచేయ గలరు.అనుమాని తులు, హ్యాబిచ్యువల్ మద్యం అమ్మకం దారుల పై బైండోవర్ కేసులు నమోదు చేస్తాం. బైండోవర్ కేసు నమోదు అయిన తరువాత కూడా మరలా నేరం చేసి పట్టుబడినచో వారి వద్ద నుండి మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు విధించే అపరాధ రుసుమును ప్రభుత్వానికి చెల్లించవలెను. అప్పటికి నేరస్తుడు తన ప్రవర్తనను మార్చుకోని పక్షంలో చట్ట ప్రకారం వారిపై పిడి యాక్ట్ ను ప్రయోగించడం జరుగుతుంది. ఈ సమావేశము నందు బాపట్ల, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ డి.ప్రభుదాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# కొండచిలువ కలకలం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో గత పది రోజుల కిందట కురిసిన వర్షాల కారణం వల్ల విషపురుగులు సంచారం పలు గ్రామాలలో ప్రజలను కలవరపరుస్తున్నాయి. మంగళవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో మండల పరిధిలోని వెల్లంపల్లి జాతీయ రహదారిలో చిన్న బ్రిడ్జి వద్ద సుమారుగా 15 అడుగుల కొండచిలువ పంట పొలాల్లోకి వెళ్ళటం జరిగింది. ఇది గమనించిన వాహనదారులు తమ వాహనాలను ఆపి గమనిస్తూ ఉండిపోయారు. కొంతమంది ఆకతాయిలు తమ మోటార్ సైకిల్ హారన్లు మోగించినా కూడా నెమ్మదిగా ముందుకు కదులుతూ సాగిపోయింది. కొండ చిలువ ఏదో ఒక జంతువును తిన్నట్లుగా ముందుకు కదల్లేకపోతుందని అక్కడకు చేరిన జనం అనుకున్నారు.

# జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశానికి తరలి రండి: గంటా



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 2029 నాటికి కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేసి పూర్వ వైభవం సాధించే దిశగా పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కసరత్తు చేస్తున్నారు. అందులో భాగంగా జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులతో జరుగు సమావేశాలలో నవంబర్ 6న బాపట్ల, నరసాపురం, అనంతపురం, హిందూపూర్ జిల్లాల నేతలతో సమావేశం నిర్వహించనున్నారని ఈ కార్యక్రమానికి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. పిసిసి ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు. బాప ట్ల పట్టణం పటేల్ నగర్ మొదటి లైన్ కాంగ్రెస్ పార్టీ పిసి సి ప్రధాన కార్యదర్శి గంటా అంజిబాబు నివాసంలో ఏర్పాటు చసిన పత్రిక సమావేశంలో అంజి బాబు బాపట్ల నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రత్యేకించి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై వ్యతిరేకత తో గత ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి కు ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. జగన్ పేటిఎం కుక్కలు కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పై మాట్లాడటం దారుణం.వైఎస్ రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీ వ్యక్తి గానే అధికారంలో ఉన్నారు. ఇండి యా కూటమి నాయకులు సీపీఐ శ్రీధర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ధోనెపూడి దేవరాజ్, రవి, మహిళా పట్టణ అధ్యక్షురాలు దండు రేణుక, శిలం సాగర్, ఎస్వి ఆర్ కుమార్, వేమూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తదితరులు పాల్గొన్నారు.








# ప్రకాశం జీవనాడి వెలిగొండ

**మొదటి పేజీ తరువాయి** ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా ముఖ్యమంత్రి ఆదేశాలతో ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి ప్రాజెక్టును పరిశీలించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలిగొండ ప్రాజెక్ట్‌కు భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు. ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు విడుదల చేయడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు. 2014-19లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.1373 కోట్లు కేటాయించి, 1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. 2019-24 కాలంలో గత ప్రభుత్వం 3 వేల కోట్లు నిధులు కేటాయించి కేవలం 170 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. రెండో టన్నెల్‌లో తవ్విన 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు.ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం కాదన్నారు. ఈ మట్టిని తొలగించాలంటే కనీసం ఆరు నెలల సమయం పడుతుందన్నారు. రెండు టన్నెల్స్ నుంచి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా, కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్థితి ఉందని చెప్పారు. 53 టిఎంసిల సామర్థ్యం ఉన్న నల్లమల సాగర్‌లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉందని వివరించారు. ఫీడర్ కెనాల్స్ పరిస్థితి అధ్వానస్థితిలో వున్నాయని, వీటిని పూర్తి స్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించి ప్రతి ఏడాది సుమారు 980 కోట్లు కేటాయించాల్సి వుండగా, గత ప్రభుత్వం ఐదేళ్లకు కలిపి కేవలం 225 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. 2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డుకుని పూర్తి కాకుండానే, 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ ప్రజలను మోసం చేశారన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్‌కు త్వరగా పూర్తి చేయుటకు ముఖ్యమంత్రితో చర్చించి నవంబర్‌లో పనుల షెడ్యూల్‌ను తెలియజేస్తామని మంత్రి వివరించారు.

### జగన్‌రెడ్డి సమాధానమివ్వాలి: మంత్రి నిమ్మల

వెలిగొండ ప్రాజెక్ట్ పై రాష్ట్ర ప్రజలకు జగన్ మోహన్





రెడ్డి సమాధానం చెప్పాలని మంత్రులు డిమాండ్ చేశారు. హెడ్ వర్క్స్, రింగ్స్, నిర్మాణం పూర్తి కాకుండానే నీరు ఎలా విడుదల చేస్తావని, ఎలా జాతికి అంకితం చేసావో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. మొదటి టన్నెల్ లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి ఉందని, దానిని తీయడానికి 24 గంటలు పనిచేస్తేనే 6 నెలలు సమయం పడుతుందన్నారు. రెండో టన్నెల్‌లో బెంచింగ్ 2 మీటర్లు చొప్పున చేయాల్సి ఉందని, ఈ పనులు చేయడానికి నిరంతరం శ్రమిస్తేనే 6 నెలల సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారన్నారు. ఈ పనులేవీ చేయకుండానే జాతికి అంకితం ఎలా చేశాడో జగన్ చెప్పాలన్నారు. టన్నెల్ -2 లో 11 కిలోమీటర్ల లైనింగ్ పనులకు గతంలో 11 ఏళ్లు పట్టిందని, అలానే పని చేస్తే మిగిలిన 7 కిలోమీటర్ల లైనింగ్ పనులకు ఎన్ని ఏళ్లు పడుతుందో అన్నారు. నిరంతరం పని చేస్తే ఈ పనులు సంవత్సరం నుండి ఏడాదిన్నరలోగా పూర్తి చేయవచ్చని ఏజెన్సీ చెబుతోందని తెలిపారు. ఫీడర్ ఛానెల్ 21 కిలోమీటర్లు కొద్దిపాటి వర్షానికే కొట్టుకు పోయే ప్రమాదం ఉందని, కట్టకు పెద్ద గుంతలు పడ్డాయని, నడవడానికి, బైక్ పై వెళ్లడానికే సాధ్యం కాలేదని వెల్లడించారు.

### గత ప్రభుత్వం నిర్లక్ష్యం: మంత్రి గొట్టిపాటి

గత ఐదేళ్ల కాలంలో గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్వహణపై అలసత్వం వహించడంతో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు దెబ్బతినే పరిస్థితి వచ్చిందన్నారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం వలన అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోవడం, పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్ట్ గేట్లు కొట్టుకుపోవడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజుల్లో వెలుగొండ ప్రాజెక్ట్‌ను త్వరగా పూర్తి చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరు అందించడం జరుగుతుంది మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.

### ఇచ్చిన మాటకు కట్టుబడి: మంత్రి డాక్టర్ స్వామి

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రకాశం జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధన్యతను ఇచ్చి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి డాక్టర్ డోల శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, ఎస్ఎన్‌పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయ కుమార్, డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, ఏపీ మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, దర్శి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, సీఈ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూతలీం తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాలపై వెళ్లిన మంత్రులు, ఎమ్మెల్యేలు

వెలిగొండ ప్రాజెక్ట్ ఫీడర్ కెనాల్‌ను మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు స్వయంగా బైక్ నడుపు కుంటూ వెళ్లి పరిశీలించారు. జల యజ్ఞం ధనయజ్ఞం పేరుతో వెలిగొండ ప్రాజెక్ట్‌లో డబ్బులు కోసం నాసిరకంగా మట్టిపనులు చేశారన్నారు. 11,500 క్యూసెక్కులు వెళ్లాల్సిన ఫీడర్ కెనాల్‌లో కనీసం 10 క్యూసెక్కులు వెళ్లినా బండ్ కొట్టుకుపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఫీడర్ కెనాల్ 0 పాయింట్ నుండి 22 కిలోమీటర్ల వరకు గట్టు నాణ్యత పై రిపోర్ట్ ఇవ్వాలని అధికారులను మంత్రి నిమ్మల ఆదేశించారు.













## క్యాంపస్‌లో మొక్కలు నాటిన మండే హర్ష ప్రీతం దేవ్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రకేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో మంగళవారం ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ స్వయంగా మొక్కలు నాటడం జరిగింది. ఇటీవల కాలంలో రెండు వారాల పాటు వర్షాలు బాగా కురవడంతో మొక్కలు పెంపకానికి భూమి బాగా అనువుగా ఉంది. దీనితో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నందు మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించేందుకు తీసుకొని వచ్చిన పలు రకాల మొక్కలు ఎన్.ఎస్.ఎస్. కార్యాలయం వద్ద అందుబాటులో ఉండటంతో ఆయన విద్యార్థుల సహాయ సహకారాలు లేకుండానే స్వయంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనకు



పలువురు సిబ్బంది సహకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో గతంలో వర్షాలకు ముందు పలు కార్యక్రమాల ద్వారా మొక్కలను నాటడం జరిగిందనీ, ఇటీవల కాలంలో రెండు వారాల పాటు వర్షాలు కురవడంతో గతంలో నాటిని మొక్కలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.

## అడవి పాలెంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

సంతమాగులూరు మేజర్ న్యూస్:

మండలంలోని అడవి పాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్నివ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు.వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు సలహాలు తీసుకొని రైతులు సస్య లక్షణ చర్యలు చేపట్టాలని తద్వారా దిగుబడి పెరుగుతుందని వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్. దిండు హనుమంతరావు రైతులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో వెలసిన శ్రీ మల్లిఖార్జున స్వామి వారిని మంగళవారం ఉదయం గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్‌శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్, కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాలుని కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యం లో రెండు రోజుల క్రితం అనుమానాస్పద మరణం పొం దిన పఠాన్ మహబూబ్ బాషా కుమారుడు చిన్న హుస్సేన్ చిన్న వయసులో మరణించడం చాల బాధాకరం ఇటు వంటివి పునరావృతం కాకుండా చూడాలని, వారి కుటు ంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకొని సహాయం చేయా లని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, పోలీస్ డిపార్ట్మెంట్ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని భారతీ య జనతా పార్టీ కోరుకుంటుంది. కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాం జనే యులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారా యణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ కుమార్ రెడ్డి, జిల్లా మైనార్టీ మోర్చ అధ్యక్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, ఒబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు వీర చక్రం, సీని యర్ నాయకులు మారుతి ప్రసాద్, రమేష్ పాల్గొనడం జరిగింది.

## మౌళిక వసతులు కల్పనకు ప్రత్యేక చర్యలు: మున్సిపల్ చైర్మన్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని అన్ని వార్డులలో మౌళిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకో నున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం సమస్య పరిష్కారంలో భాగంగా కనిగిరి పట్టణంలోని రెండవ వార్డు శివనగర్ కాలనీలో పర్యటించారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సిసి రోడ్లు నిర్మించాలని, నూతన విద్యుత్ దీపాలు వేయాలని స్థానికులు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తెచ్చారు. త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, స్థానిక నాయకులు సుబ్బారావు, అంజమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మంగళవారం కనిగిరి పట్టణంలోని 20వ వార్డు సాగర్ నీళ్ల ట్యాంకుల వద్ద జరుగుతున్నన్న పారిశుధ్య పనులను మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, కార్యదర్శి శేఖర్, మేస్త్రిలు ఖాదరవల్లి, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేలు రెవెన్యూ సమస్యలకు పరిష్కారాలు



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలో రెవిన్యూ సంబంధించిన భూముల రీ సర్వేలు సంబంధించి గ్రామ సభలు ఏర్పాటు చేయట మైనది. అందులో భాగంగా మంగళవారం మండలంలోని పడమట గంగవరం గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ గ్రామసభల్లో పాల్గొన్న తహసల్దార్‌ని రజిని కుమారి మాట్లాడుతూ భూములను రీ సర్వే చేయడం వల్ల రైతులకు చాలా ఉపయోగమని వీటివల్ల రెవెన్యూ సమస్యలు భవిష్యత్తులో రైతుల మధ్య సంభవించవని ఒకవేళ ఏవైనా రెవిన్యూ సమస్యలు వస్తే రీ సర్వే రికార్డ్ వలన రెవెన్యూ అధికారులు అవగాహన చేసుకుని తొందరగా రైతుల సమస్యను పరిష్కరించవచ్చని ఆమె గ్రామ సభలో రైతులకు వివరించారు. రైతులందరూ తమ భూముల విషయంలో రీ సర్వేకు సహకరించాలని కోరింది. అట్లాగే రీ సర్వే జరిగేటప్పుడు రైతులకు ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే తమ కార్యాలయానికి వచ్చి అర్జీ రూపంలో తమకు తెలియపరచాలని వెంటనే ఆ సమస్యను పరిష్కరిస్తామని ఆమె రైతులకు తెలిపింది. గ్రామ సభల రైతుల నుండి 53 అర్జీ లు ఎల్పియంలకు సంబంధించి నవి, 12 అర్జీలు విస్తీర్ణం తగ్గు తలకు సంబంధించినవి, సర్వే నెంబర్ సవరణపై 9 అర్జీలు, మొత్తం 74 అర్జీలు రావడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె వివరణ తెలియజేస్తూ త్వరగానే వీటిపై విచారణ జరిపి పరిష్కరిస్తానని రైతులకు తెలియజేయడం జరిగింది.

# ఫెన్సింగ్ పోటీలలో రజిత ,కాంస్య పతాకాలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: 68 వ రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్ పోటీలలో హైస్కూల్ క్రీడాకారులు 3 రజిత,4 కాంస్య పథకాలు సాధించారని ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు అన్నారు. నంద్యాలలో ఎస్ జి ఎఫ్ ఐ ఆంధ్రప్రదేశ్ వారు నిర్వహించిన పోటీలలో చింతాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్- 14 బాలురల విభాగంలో వాక విజయ సాయి భాస్కర్ ,జి. అభిషేయి, ఏ.కార్తీకు శ్రీ నాయుడు, జె.రతీశ్ రాజాలకు కాంస్య పతాకాలు, అండర్-14 బాలికల విభాగంలో జి .సోఫియా ,వై సలోమి,టి అమృత కాంస్య పతాకాలు పొందారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటరాజు ,పి డి ఎం.గోపి తెలియజేసినారు.అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కదిరి పార్ధసారధి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల పరిషత్ కోఅప్షన్ మాజీ సభ్యుడు, ప్రముఖ ముస్లింమైనారిటీ నాయకులు షేక్ హాజిమలాన్ కుమారుడు షేక్ హాజీ అసిఫా వివాహ రిసెప్షన్ వేడుకలు మంగళవారం స్థానిక ఆర్‌యంయస్ కళ్యాణ మండపం నందు జరిగిన వేడుకలలో కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారథి, పలువురు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కదిరి పార్ధసారధి, మండల ప్రముఖ నాయకులు పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి.రఘుపతి, వ్యవసాయ కళాశాల సలహాదారులు డాక్టర్ రామస్వామి, యస్.పీరయ్య నాయుడు, షేక్ నాయబ్ రసూల్, ఖాశిం, పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## సబ్ జైలును ఆకస్మిక తనిఖీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సెక్రటరి కె.శ్యాంబాబు గిద్దలూరులోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. విచారణలో ఉన్న ఖైదీలకు అందుతున్న సదుపాయాలను, వసతులను పరిశీలించారు. ఆవేశంలో నిర్ణయాలు తీసుకోవద్దని హితవు పలికారు. ప్రైవేటుగా లాయర్ పెట్టుకునే స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని అందజే స్తామన్నారు. అందుకు సంబంధించి సంబంధిత న్యాయ సేవాధికార సంస్థకు జైలు అధికారుల ద్వారా అర్జీ పెట్టుకోవచ్చు అన్నారు. బెయిల్స్, ఉచిత న్యాయ సహాయం, న్యాయ సేవాధికార సంస్థ చట్టం గురించి విచారణ ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు సబ్ జైల్ సూపరిండెంట్ యూ.లింగారెడ్డి సబ్ జైల్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూదన్ రావు విచారణ ఖైదీలు నలుగురు ఉన్నారు.

## కరెంట్ షాక్‌తో కాంట్రాక్టు ఉద్యోగి మృతి



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చెల్లారెడ్డి పాలెం పంచాయితీ వివేకానంద కాలనీలో మంగళవారం ప్రమాదవశాస్తూ విద్యుత్ స్తంభంపై షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో చల్లారెడ్డి పాలెం పంచాయితీలో ప్రైవేటు ఎలక్ట్రిషన్‌గా విధులు నిర్వహిస్తున్న సారెకొక్కు డేనియల్ (35) మృతి చెందాడు. స్థానికులు మాట్లాడుతూ కరెంటు స్తంభంపై వీధిలైటు మార్చేందుకు పోల్ ఎక్కడం జరిగిందని, కానీ అనుకోకుండా విద్యుత్ సరఫరా రావటంతో షాక్ తగిలి మృతుడుని వైర్లు పై వరకు లాగేసిందని తెలిపారు. సమాచారం అందుకున్న వేటపాలెం పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చీరాల ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమి త్తం తరలించడం జరిగింది. కేసు నమోదు చేసి విచారి స్తున్న ట్లు ఎస్ఐ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు.

# భైరవకోన హుండీల ఆదాయం రూ.4,80,294లు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన దేవస్థానం హుండీల ఆదాయం 4,80,294 రూపాయలు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ ధర్మాదాయ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఇఓ వంశీకృష్ణారెడ్డి అధ్వర్యంలో హుండీ లెక్కింపు జరిగినది. ఈ సందర్భంగా మొత్తం 7నెలలకుగాను ఈఆదాయం వచ్చినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు సత్యనారాయణ, వంశీకృష్ణారెడ్డి, స్థానికులు యం.వెంకటరాజు, జె.కుమార్, రాజేంద్ర, వెంకటరామయ్య, అర్చక బృందం, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పెసర్లంక విద్యార్థిని



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి పోటీలు మేడికొండూరు మండలం సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని కొక్కిలిగడ్డ నిహారిక ప్రధమ స్థానంలో నిలచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలోని శ్రీదేవభక్తుని కోటయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని కాక్కిలిగడ్డ నీహారిక ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో 100 మీటర్ల పరుగు పందెం లో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎన్నికైనదన్నారు.విద్యార్థిని నిహారిక ఏలూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి వెంకట ప్రసాద్‌ను, విద్యార్థినిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, తదితర ఉపాధ్యాయులు అభినందించారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం అందజేసిన నర్రా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజాంపట్నం ఇస్లాంపేటలోని సోమవారం జరిగిన చాందిని గృహంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఖరీదైన బట్టలు కాలిపోయిన కుటుంబాన్ని జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య మంగళవారం సందర్శించి బాధితురాలని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ నియోజకవర్గంలో ఎవరికి ఇబ్బందులు వచ్చినప్పటికీ మంత్రి అనగాని అన్ని విధాల ఆదుకుంటారని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సుబ్బయ్య సొంత నిధులను. బాధితురాలకి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకుడు ఖాదర్ బాబు తదితరులు ఉన్నారు.

## శ్రీసాయి వాసవి విద్యానికేతన్ స్కూల్లో మొక్కల పంపిణీ



కొల్లూరు, మేజర్ న్యూస్ శ్రీ సత్య సాయి బాల వికాస్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రమైనకొల్లూరులోని శ్రీ సాయి వాసవి విద్యానికేతన్ స్కూల్ నందు 250 తైవాన్ మొక్కలను కొల్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి. మల్లికార్జున్ పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, మొక్కలను అందజేశారు.

# గ్రానైట్ క్వారీలలో 4 నుంచి గనుల, భద్రత వారోత్సవాలు ప్రారంభం



చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఈ సంవత్సరం - 22వ గనుల భద్రతా వారోత్సవాలను ప్రకాశం, బాపట్ల మరియు పల్నాడు ప్రాంతాలకు చెందిన రీజియన్-3 గనులకు నిర్వహిస్తు నారు మంగళ వారం రామతీర్థం లోని వీటీసీలో జరిగిన విలే కరుల సమావేశంలో గనుల భద్రత వారోత్సవాల కమిటీ ప్రెసిడెంట్, ఒంగోలు గెలాక్సీ గ్రానైట్ అధినేత చలువాది బదరి నారాయణ, ప్రెసిడెంట్-2. ఆర్ ఆర్‌ఆర్. గ్రానైట్ అధినేత రవిచంద్రన్, జనరల్ సెక్రెటరీ రవి, ట్రెజరర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గనుల భద్రత వారోత్సవాలకు హోస్ట్ ఒంగోల్ గెలాక్సీ గ్రానైట్స్, ఆర్.ఆర్.ఆర్ గ్రానైట్ ద్వారా. గనుల శాఖ భద్రతా అధికారుల మార్గదర్శకత్వంలో - మైన్స్ సేఫ్టీ డైరెక్టర్ - శ్రీ సుప్రియో చక్రవర్తి మరియు మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్ - శ్రీ జ్ఞానేశ్వర్. భద్రతా పద్ధతులు, భద్రతా చర్యలకు సంబంధించి ఇది ఒక నిరంతర ప్రక్రియ.ప్రతి కార్మికుడు, సిబ్బంది, చట్టబద్ధమైన వ్యక్తులు ప్రతి ఒక్కరూ భద్రతా పద్ధతులను అనుసరించాల్సిన మొదటి, ప్రధాన మైన విషయం. భద్రత, భద్రతను అనుసరించే పద్ధతి ఇది వారి రోజువారీ పని జీవితంలో జీవనశైలి దినచర్యగా మారాలి. ఈ సేఫ్టీ వీక్ ప్రధానంగా వారి రోజువారీ పని జీవితంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి నిర్వహించబ డుతుంది. భద్రతా వారంలో భాగంగా, వివిధ రకాలైన యంత్రాలు (జాక్ సుత్తులు, ఎక్స్‌కవేటర్ లు, డంపర్‌లు, డ్రిల్లింగ్ మొదలైనవి) నిర్వహించే గనుల్లోని కార్మికుల జ్ఞానం, అనుభవాన్ని పరీక్షించే ట్రేడ్ పరీక్షలు వంటి వివిధ దశలు ఉన్నాయి. అక్టోబర్21నుంచి అక్టోబర్ 26 వరకు ఆ కార్యాచరణ విజయవంతంగా పూర్తయింది. ఇప్పుడు మేము ఈ ప్రాంతం-3లోని అన్ని గనుల తనిఖీల తదుపరి కార్యాచరణకు చేరుకున్నాము. అది నవంబర్ 4 నుంచి ప్రారంభం కానుంది. ఇప్పటి వరకు, అన్ని గనులు చురుకుగా వారోత్సవాలు పాల్గొన్నాయని తెలిపారు. గనుల భద్రత వారోత్సవాల ముగింపు కార్యక్రమాలు నవంబర్ 17వ తేదీ ఒంగోలులోనే ఏ వన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్నామని గనుల భద్రత వారోత్సవాలు కమిటీ బృందం తెలియజేశారు.

# యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలి

యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ



అద్దంకి మేజర్‌న్యూస్: యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించాలనీ బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ అన్నారు. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా అద్దంకి పట్టణానికి విచ్చేసిన యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. మొట్టమొదటిగా అద్దంకి పట్టణంలో ఉన్నటు వంటి గోశాలను సందర్శించి గోపూజ నిర్వహిం చారు. ఆతరువాత అమరజీవి శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించి అక్కడి నుండి దత్త పాదుకా క్షేత్రం, వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దర్శనం చేసుకొని ఆ తరువాత బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి పలువురు పౌరులకు బిజెపి సభ్యత్వం అందించారు. ఆ తర్వాత జరిగిన ఆర్యవైశ్య ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తూ ఆర్య వైశ్యులు ఆధ్యాత్మిక ధార్మిక, సేవ విషయాల్లో ఎంతో ముందు ఉంటారని కావున రాజకీయాల ద్వారా కూడా మరింత సేవ చేయవచ్చని వీలైనంత ఎక్కువ మంది యువత రాజకీయాల్లోకి రావాలని ఆర్యవైశ్య యువతను సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమదాని శ్రీరామ్, బిజెపి రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు తమ్మన శ్రీనివాసరావు, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు నాశన మణికుమార్, యువ మోర్చా రాష్ట్ర కోశాధికారి కృష్ణ చైతన్య, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయ రాజు, బిజెఎట్కమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టాగ్రా అద్దంకి పట్టణ యువ మోర్చా అధ్యక్షులు వెంకటరమణ, రాఘవ రాజు, లోకేష్, ప్రసన్న కుమార్, రాష్ట్ర ఆర్టిజన్ సెల్ కన్వీనర్ బంగారు బాబు, కిసాన్ మోర్చా జోనల్ ఇంచార్జ్ పరుచూరు శ్రీనివాసరావు, సభ్యత్వ నమోదు ఇంచార్జ్ ఎలమందరావు, పల్లపోతుల రమేష్ ఆర్యవైశ్య ప్రముఖులు పిఎఎస్ కోటేశ్వరరావు, రాజా, ఊటుకూరు ఉమా అన్నపూర్ణ మరియు ఇతర ప్రముఖులు హనుమంతరావు, గోశాల సుబ్బా రావు, బెల్లంకొండ శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, పోలిశెట్టి, కొనిజేటి సాయి తదితరులు భారీగా పాల్గొన్నారు.

# రీ సర్వే సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు : తాహసిల్దార్



పంగులూరు, మేజర్‌న్యూస్: రీసర్వే వలన ఏర్పడిన భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు, గ్రామ సభల్లో వచ్చిన అర్జీలను త్వరితంగా పరిష్కరిస్తామని తాహసిల్దార్ పి సింగారావు తెలిపారు. మండలంలోని కోటపాడు గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ గ్రామ సభలో 95అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ పి. సింగా రావు తెలిపారు.

ఈ 95అర్జీలలో కొంతమందిని జాయింట్ చేసి పుస్తకాలు ఇచ్చారని, వారిని విడగొట్టి ఎవరికి వారిని విడదీసి ఆన్లైన్ చేయాలని 41 అర్జీలు, భూమి విస్తీర్ణం లో వ్యత్యాసాలు ఉన్నాయని 24 అర్జీలు, పొలం ఆన్లైన్ చేయడం కోసం 15 అర్జీలు, పేర్లులో మార్పు పడ్డాయని, వాటిని మార్చాలని ఏడు అర్జీలు, ఆధార్ ఫోన్ నెంబర్, ఫోటో మార్పు కోసం 8 అర్జీలు వచ్చాయని తాసిల్దార్ సింగారావు తెలిపారు. రైతులు రీ సర్వే కారణంగా ఎదురైన సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల సర్వే యర్ సురేష్, వీఆర్వో బాబయ్య, గ్రామ సర్వేయర్, సిబ్బంది నాయకులు తాటిచిన సుబ్బారావు ,రైతులు పాల్గొన్నారు.

# ద్విచక్రవాహనాన్ని వెనుకగా ఢీకొన్న కంటైనర్ లారీ:వ్యక్తి మృతి



అద్దంకి, మేజర్‌న్యూస్: రోడ్డు ప్రమాదంలో బేల్దారి దుర్మరణం చెందడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి చేరింది. ఈసంఘటన నామ్ రహదారిపై ధేనువకొండ పునరావాస కాలనీ వద్ద మంగళవారం ఉదయం చోటు చేసు కుంది. పోలీసులు అందించిన సమా చారం మేరకు అద్దంకి మండలం విప్పర్లవారిపాలెం గ్రామానికి చెందిన బొనిగల బ్రహ్మయ్య (42) బేల్దారి మేస్త్రీగా పని చేస్తున్నారు. కాలానుగు ణంగా పచ్చాకు కూలీల ముఠా మేస్త్రీగా కూడా పని చేస్తున్నాడు. నెల్లూరు జిల్లా వింజమూరు మండలం బైలవరం గ్రామానికి చెందిన రైతులకు పచ్చాకు కూలీల ముఠా తీసుకెళ్లేం దుకు అంగీకరించాడు. ఆమేరకు ఆగ్రామానికి చెందిన రైతులు కొంత నగదును బ్రహ్మయ్య బ్యాంక్ ఖాతాకు జమ చేశారు. అందులో రూ.40వేలు కూలీలకుఇచ్చేందుకు బ్రహ్మయ్య మంగళవారం అద్దంకి వచ్చాడు. ఏటీఎంలో నగదు తీసుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళుతున్నాడు. అదే రహదారిలో ప్రయాణిస్తున్న కంటెయినర్ లారీ ధేనువకొండ పునరావాసకాలనీ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో చోదకుడు బ్రహ్మయ్య కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం లారీకి ఇరుక్కుంది. దీన్ని గమనించని లారీ చోదకుడు సుమారు కి.మీ. పైగా ఈడ్చు కుంటూ వెళ్లాడు. ఇంతలో అటుగా వెళుతున్న రాచర్ల ఎంపిడిఓ కె.కవిత తన వాహనాన్ని ముందు నిలపడంతో లారీని నిలిపేశాడు. ఇంతలో సంఘటనా స్థలం వద్ద పరిశీలించగా తలకు బలమైన గాయం కావటంతో బ్రహ్మయ్య అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి చిన్నతనంలోనే మృతిచెందగా, మతిస్థిమితంలేని తల్లి, భార్య నాగమల్లేశ్వరి, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బ్రహ్మయ్య మృతదేహం వద్ద కుటుంబసభ్యులు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. భార్య నాగమల్లేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# ఏపీటీఎఫ్ కొనకనమిట్ల మండల శాఖ అధ్యక్షులుగా రామారావు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: ఏపీటీఎఫ్ కొనకన మిట్ల మండల శాఖనూతన కార్యవర్గం మంగళ వారం ఏకగ్రీవంగా ఏర్పాటైంది. అధ్యక్షులుగా తాళ్లూరి రామారావు , ప్రధాన కార్యదర్శిగా తోట యోగి రాములను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్లు ఎస్కే ఖాదర్‌బాషా కే.శ్రీనివాస రావు పొదిలి మండలం శాఖ ప్రధాన కార్యదర్శి మంచికల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అనంతరం నూతనంగా ఎన్నికైన ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కొనకన మిట్ల మండల ఎంఆర్‌సిలో మండల విద్యా శాఖ అధికారి ఎస్ కే డాంగే షరీఫ్ ను మర్యా దపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధానకార్య దర్శులు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామని చెప్పారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీలకు క్రీడా దుస్తుల పంపిణీ



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయంలో శ్రీ వెంకటే శ్వర మెడికల్ అధినేత నాగ సూరి బాలకృష్ణ సౌజన్యంతో తాళ్లూరు ప్రభుత్వ హైస్కూల్ బాలికా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలని, ఆటల వలన మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని పేర్కొన్నారు.తమ విద్యార్థినులకు క్రీడా దుస్తులు ఇచ్చినందుకు రోటరీ, దాత బాలకృష్ణకు వ్యాయామ ఉపాధ్యాయులు కరీముల్లా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అలహరి హరిప్రసాద్, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, తాళ్లూరి బాబురావు జాగర్లమూడి శివకుమారి, వ్యాయామ అధ్యాపకుడు పఠాన్ కరిముల్లా, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం దాత నాగసూరి బాలకృష్ణ ను శాలువా జ్ఞాపకతో రోటరీ సభ్యులు సత్కరించారు.

# పంటల భీమా ప్రతి రైతు నమోదు చేసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: రబీ లో పంటలకు ప్రధానమంత్రి ఫసల్ భీమా ప్రతి రైతు నమోదు చేసు కోవాలని మండల వ్యవసాయాధి కారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలి పారు. మండలంలోని బొమ్మనం పాడు, జార్లపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రబీలో సాగు చేయు శనగ పంటకు ఎకరాకు రూ.84లు, మొక్కజొన్న 105, వరి 126, మినుము, వేరుశనగ 60, పెసర పంటకు 36 రూపాయల చొప్పున చెల్లించాలని తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. డి.ఏ.పీ. 70 టన్నులు, యూరియా 150 టన్నులు, 20.20.0.13 ఎరువులు 60 టన్నులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రాయితీ పై శనగ విత్తనాలు పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమం లో ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీ పై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఏనుగంటి వెంకట్రామయ్య, మోటుపల్లి నాగేశ్వరరావు, మల్లాది నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# చక్రాయపాలెం హైస్కూల్‌కు బీరువా బహుకరణ



అద్దంకి మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో సీనియర్ రొటేరియన్, విశ్రాంత ప్రొఫెసర్ జాగర్లమూడి శివకుమారి సౌజన్యముతో చక్రాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఐరన్ బీరువా బహుకరణ కార్యక్రమం మంగళవారం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన ఈ సభలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లతో క్రమశిక్షణతో చదివి, ఏ పని చేసినా అంకిత భావంతో చేసి ఉన్నత స్థానానికి ఎదిగి సమాజసేవలో భగస్వాములవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, జాగర్లమూడి శివకుమారి, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, తాళ్లూరి బాబురావు, వీరాంజనేయులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం దాత శివకుమారి నీ రోటరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

# వాహనం ఢీకొని బాలునికి గాయాలు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని వెల్లల చెరువు గ్రామ ముఖ ద్వారం వద్ద ఈనెల 25వ తేదీన సుమారు ఒంటి గంట సమయంలో నరసరావుపేట నుండి వినుకొండ వైపు వెళుతున్న టాటా ఎంట్ర వాహనం బాలుని ఢీకొనగా బాలునికి తీవ్ర గాయాలు అయినట్లు ఎస్సై పట్టాభి రామయ్య తెలిపారు వెల్లలచెరువు గ్రామానికి చెందిన దూదేకుల సైదా వలి కుమారుడు షాహిద్ ఈ ప్రమాదంలో గాయపడినట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పట్టాభిరామయ్య తెలిపారు.

## హజరత్ ఖాసీం స్వాములను దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మల చెరువు గ్రామంలోగల హజరత్ కాసిం స్వాముల దర్గాను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, దర్గా చుట్టూ ప్రద క్షిణాలు నిర్వహించి దర్గాలో హజరత్ ఖాసీం స్వాము లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మత పెద్దలు ముజువారి సయ్యద్ అమీర్ షా, స్వామివారి చేతికి కంకణాల అందించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావి భాషాపతిరెడ్డి, ఒక్కలగడ్డ మల్లికార్జున్, యువ నాయకులు కందుల రోహిత్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహబూబ్ వలీ, బొంబాయి వలి, ఖాదర్‌వలీ, తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఆర్వోకు రెవెన్యూ ఉద్యోగ సంఘ నేతలు అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నూతన జిల్లా రెవిన్యూ అధికారిగా భాద్య తలు చేపట్టిన బి.చిన్న ఓబులేసుని జిల్లా రెవిన్యూ ఉద్యోగులు, సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియ జేశారు. డిఆర్వోను కలిసిన వారిలో పి.మధుసూదనరావు, ఆర్. వాసుదేవ రావు, ఎన్‌బివి రాజేష్, బి.యస్.సాయిశ్రీనివాసరావు ప్రవీణ్, అశోక్ కుమార్, సంజీవరావు, యస్. లక్ష్మినారాయణ, షాజహాన్, శీలం శ్రీనివాసరావు, అశోక్, మధు, ఇమ్మనియేలు, రాజు, రమేష్, జయకృష్ణ పాల్గొన్నారు.





# ఉద్యోగ అవకాశాలను యువత అందిపుచ్చుకోవాలి

### అద్దంకిలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన - 36 కంపినీలు..2390 మంది యువతీయువకులు హాజరు

### 825మందికి పైగా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశం.

### మంత్రి తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత

అద్దంకి మేజర్‌న్యూస్: పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో అసిస్ట్ నిపుణ సంస్థలు సంయుక్తంగా మెగా జాబ్ మేళా నిర్వహించారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో నిర్వహించిన ఈ జాబ్ మేళాకు అద్దంకి నియోజకవర్గ నలుమూలల నుండి నిరుద్యోగ యువతీ,యువకుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. ఈ మెగా జాబ్ మేళాలో మొత్తం 36 కంపెనీలు పాల్గొన్నాయి. వీటిలో సాఫ్ట్ వేర్ దిగ్గజ కంపెనీలైన జెన్ ప్యాక్ట్, అక్సెంచర్ పాల్గొనటం విశేషం. జాబ్ మేళాకు 2390 మంది అభ్యర్థులు హాజరు కాగా, 525మందికి గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. మరో 300 మందిని రెండవ రౌండ్ ఇంటర్వ్యూ కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో హర్షవర్ధన్ మాట్లాడుతూ నియో జకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళాతున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ పై మొదటి సంతకం చేసి 16వేలకు పైగా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేశారని అది కూటమి ప్రభుత్వానికి నిరుద్యోగుల పట్ల ఉన్న చిత్తశుద్ధి అని గుర్తుచేశారు. జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమందికి ఉద్యోగ అవకాశాలు రాకపోయినా నిరుత్సాహపడకుండా తిరిగి ప్రయత్నించాలని సూచించారు. జీవితంలో మనిషికి సక్సెస్ అనేది కేవలం కామా మాత్రమే నని పులిస్టాప్ అనేది లేనేలేదన్నారు. అదేవిధంగా చంద్రబాబు సహాయ సహకారాలతో అద్దంకి నియోజకవర్గ యువత అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళా నిర్వహిస్తామని హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనర్ రవీంద్ర, తెదేపా నేతలు నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, చిన్ని శ్రీనివాసరావు, సంధి రెడ్డి శ్రీనివాసరావు, కుందారపు రామారావు, అసిస్ట్ సంస్థ ప్రతినిధులు జాష్టి కృష్ణ హరీష్, విష్ణుప్రియ, హెచ్ఆర్సి సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టు నీటిని దొనకొండకు అందించాలి:గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్ట్ నీటిని దొనకొం డకు అందించి ఆ ప్రాంతాని సస్యశ్యామలం చేయాలని మంత్రులును గొట్టిపాటి లక్ష్మి కోరారు. పశ్చిమ ప్రకాశా నికి జీవనాడిగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టును ముందుకు తీసుకు వెళ్లేందుకు మంత్రుల బృందం ఈ ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శిం చడం అభినందనీయమని దర్శి నియోజక వర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. నేడు మంగళ వారం యర్రగొండపాలెం నియోజకవర్గం దోర్నాల మండలంలో వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ పరిశీలించిన రాష్ట్ర నీటిపా రుదల శాఖా మంత్రివర్యులు, నిమ్మల రామానా యు డు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలె క్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్ల మెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఒంగోలు శాసనసభ్యు లు దామచర్ల జనార్ధన్, ఎర్రగొండ ీపాలెం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు, కనిగిరి శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు శాసన సభ్యులు ముత్తముల అశోక్‌రెడ్డి, సంత నూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్. విజయ్‌కుమార్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, టూరిజం కార్పొ రేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంక దినకర్, వెలు గొండ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వెలిగొండ ప్రాజెక్టు ప్రాంతాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ సందర్శించి దొనకొండ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్ట్ నీటిని అందించాలని కోరారు. మెట్ట ప్రాంతంగా ఉన్న దొనకొండ ప్రాంతంలో సాగు, తాగు నీటికి ఇబ్బందులు ఉన్నాయని కరువు ప్రాంతంగా ఉందని జీవనాధారం లేక అక్కడి ప్రజలు హైదరాబాదు, బెంగళూరు, చెన్నైకు వలసలు వెళుతున్నారని ఆమె వివరించారు. అందుకే వెలుగొండ నీటిని దొనకొండకు అందిం చాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభు త్వంలో వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి కాలువలను తీయిస్తే వెనుకబడిన దొన కొండ వంటి ప్రాంతాలు సస్యశ్యామలమవుతాయని ఆమె అభి ప్రాయ పడ్డారు. దీనిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కూడా వెలుగొండ ప్రాజెక్టు నీటిని దొనకొండ పంపిం చాలని గతంలో కోరానని కూడా ఆమె వివరించారు. దీనిపై నీటి పారుదల శాఖమంత్రి రామానా యుడు సానుకూలంగా స్పందించి నట్లు లక్ష్మీ వివరించారు.

## అధిక రేట్లకు మద్యం అమ్మితే షాపులను సీజ్ చేయండి:జిల్లా ఎస్పీ




ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎంఆర్‌పి ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మినా, బెల్టు షాపులు పెట్టినా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే షాపులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి పలు సూచనలు తెలియ జేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మితే ఆ షాపులను సీజ్ చేసి కేసుల నమోదు చేయా లని, జిల్లాలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వాటికీ ఎక్కడి నుండి ఎలా సరఫరా అవుతుందో ఆ లింక్‌ను ఛేదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మద్యం షాపులు, బార్, రెస్టారెంట్ నిర్ణీత సమయంలోనే ఓపెన్, క్లోజ్ చేసేలా చేయాలని, నాటు సారాయి, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని, ఇతర రాష్ట్రాల అక్రమ మద్యంపై జిల్లాలో ప్రత్యేక నిఘా పెట్టాలని, మద్యం షాపు వద్ద రేట్లను డిస్‌ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, నాటుసారా, లిక్కర్ సంబంధిత పాత కేసులో ముద్దాయి లను ముందస్తుగా బైండోవర్ చేయా లని, ఎక్కువ కేసులు నమోదైతే వారిపై పిడి యాక్ట్ ప్రతిపాదనలు కూడా పంపించా లనిన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ, అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, డిపిఈవో మొహిద్దీన్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాస రావు, ఒంగోలు ఏఈఎస్ ఎర్ర వెంకట్, మార్కాపురం ఏఈఎస్ బాలయ్య, ఏఈఎస్ ఎన్ఫోర్స్మెంట్ జనార్ధన్ రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, చీమకుర్తి సీఐ సుబ్బారావు, కనిగిరి సీఐ ఖాజావలి, ఎక్సైజ్ సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.




శ్రీ ఆదిశేష యోగశక్తి దేవస్థానం
ఇందిరానగర్, కర్లపాలెం, బాపట్ల - 522111.

బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం నందు గల శ్రీ ఆదిశేష యోగశక్తి దేవస్థానము సుమారు 30 సంవత్సరాల క్రితం ఒక భక్తునికి స్వామి వారు సాక్షాత్కరించి తనకు ఒక దేవాలయం నిర్మించమని అనుజ్ఞ ఇవ్వడంతో గ్రామస్తులు సహకారంతో హరిహరుల సమేతంగా స్వామి వారికి దేవాలయం నిర్మించుట జరిగింది. అప్పటి నుండి స్వామి వారు కోరిన వారికి కొంగుబంగారమై భక్తుల కోర్కెలు తీరుస్తూ పూజలు అందు కొనుచున్నారు. ప్రసుత్తం ఆలయం ఆదాయ వనరులు లేక గ్రామస్తులు చందాలు వేసుకొని కార్యక్రమాలు జరిపిస్తున్నారు ఇటీవల దేవాదాయ శాఖ ప్రవేశపెట్టిన ధూపదీప నైవేద్యం పథకం కింద ఈ దేవస్థానము చేర్చినట్లయితే ఇతరుల ప్రమేయం లేకుండా దేవాలయ కార్యక్రమాల నిర్విఘ్నంగా నిర్వహించగలము. కావున ఈ దేవస్తానమును డి.డి.ఎన్.ఎస్ పథకం కింద మంజూరు చేయవలసిందిగా కోరుతున్నాము.

ఇట్లు : శ్రీ ఆదిశేష యోగశక్తి దేవస్థానం, కర్లపాలెం, బాపట్ల జిల్లా.

## కటకానిపల్లి, రామచంద్రకోట గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని కటాకని పల్లి, రామచంద్ర కోట గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామంలో సాగు చేసిన మిరప, పొగాకు పంటలను క్షేత్ర పర్యటన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ రబీ 2024 కింద ప్రధాన మంత్రి పసల్ భీమా పథకం కింద 6 పంటలకు భీమా పథకం వర్తిస్తుంది. మినుము, శనగ, మొక్కజొన్న, జొన్న, ఎండుమిరప, వరి పంటలకు రైతులు ఇన్సూరెన్సు చేసుకోవాలని డిసెంబర్ 15వ తేది లోపల సి.ఎస్.సి సెంటర్ నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.ఎ.శ్వేత, రైతులు పాల్గొన్నారు.

## వేములపాడులో 'పొలం పిలుస్తుంది'



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములపాడు సచివాలయంలో రైతులకు పంటల బీమాపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ కొద్ది మొత్తం చెల్లించి పంటలపై బీమా పొందండి. రబి సీజన్లో వేసిన పంటలకు కొద్ది మొత్తం కట్టి రైతులందరూ భీమా చేయించు కోవాల్సిందిగా పంటల బీమా ప్రాముఖ్యత, విధివిధానాల గురించి రైతులకు, రైతులందరూ కూడా భీమా చెల్లించుటకు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకు లను కలవాలని అలాగే భీమా చెల్లించుటకు చివరి తేదీ డిసెంబర్ 15 అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పశుసంవర్ధక అధికారి డాక్టర్ రాజశేఖర్, మండల ఉద్యానశాఖ అధికారిణి అంజలి, గ్రామ వ్యవ సాయ సహాయకులు ఏడుకొండలు, శ్రీలక్ష్మి, భారతి, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో 'పొలం పిలుస్తుంది'



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తపేట-1, చల్లారెడ్డిపాలెం -1 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ఐ.కాశీ విశ్వనాథ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. చల్లారెడ్డిపాలెం పంచాయితీ కటారిపాలెం గ్రామంలో భీజా మృతంతో నారు శుద్ధి చేసి నారు ద్వార వచ్చె తెగు ళ్లను నివారించవచ్చని రైతులకు తెలియజేయడం జరిగి ంది. ఈ కార్యక్రమంలో ఏఓ కాశీ విశ్వనాథ్, ఏపి సిఎన్ ఎఫ్ సిబ్బంది, విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారిగా సంపత్ కుమార్ బాధ్యతలు



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల నూతన వ్యవసాయ అధికారిగా బాలబత్తిని సంపత్ కుమార్ మంగళవారం బాధ్యతలు చేప ట్టారు. జిల్లాలోని రాచర్ల మండల వ్యవసాయ విస్తరణ అధికారిగా పనిచేస్తూ పదోన్నతిపై మండలానికి వ్యవసాయ అధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వ్యవసాయ సిబ్బంది నూతన వ్యవసాయ అధికారిని కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ అధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ మండలంలో రైతులకు అందుబాటులో ఉండి రైతుల సంక్షేమాభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంట పండించవచ్చు




నగరం, మేజర్‌న్యూస్: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పెట్టుబడి తగ్గించి ఆరోగ్యవంతమైన పంటని పండించవచ్చని, ప్రస్తుతం మంచు ఏర్పడే సమయమైనందున పంటపై పొడ తెగులు ఆశించే అవకాశం ఉందని జిల్లా డిటీసీ, డిఆర్‌సీ ఎడిఏ ఎస్‌డి సయ్యద్ అక్తర్‌హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చినమట్లపూడి, సిరిపూడి గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అక్తర్‌హుస్సేన్ పాల్గొని మాట్లాడుతూ పొడ నివారణకు ఎక్సాకొనజోల్ 5% ఈసీ లేదా వాలిడమైసిన్ 3% ఎల్ 2 మి.లీ. లేదా ప్రొపికొనజోల్ 25% ఏసీ 1 మి.లీ. నీటికి కలిపి పిచికారిచేసి నివారించుకోవాలన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి పంటను పరిశీలించి తెగులు నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు మాట్లాడుతూ అగ్గితెగులు ఆశించినట్లయితే ఆకులపై ముదురు గోధుమ రంగు అంచుతో మధ్యలో బూడిద రంగు గల నూలుకండె ఆకారం మచ్చలు ఆకులు ఎండిపోయి తగలబడినట్లు కనిపిస్తాయని, దీన్నే అగ్గితెగులు అంటారన్నారు. కణుపుల వద్ద ఆశించినప్పుడు ఆ ప్రాంతంలోని కణజాలం కుళ్ళి నల్లగా మారి క్రమేపీ పిలకలకు తెగులు ఆశించిన ప్రాంతంలో మెడ విరుపు కారణంగా విరిగి వాలిపోతుందని, దీని నివారణకు లీటరు నీటికి ట్రైసైక్లోజోల్ 75% 0.6 గ్రా. లేదా ఐసో ప్రొథయోలెన్ 40% 1.5 మి.లీ. నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, బహుళ ప్రయోజన విస్తరణాధికారులు వై. గంగాపార్వతి, పి. అమరేంద్రకృష్ణమోహన్, ప్రజాప్రతినిధులు అబ్దుల్ మునాఫ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 651 పశువులకు ఉచిత వైద్య పరీక్షలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో కర్లపాలెం, బాపట్ల సత్యసాయి సేవా సమితుల ఆధ్వర్యంలో గుండ్రేడ్డి సత్యనారాయణ సహకారంతో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో 651 పశువులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు.శిబిరంకు పున్నయ్య శాస్త్రి మందులను సమకూర్చగా ,గుండ్రేడ్డి సత్యనారాయణ 200 తైవాన్ జామ మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్, సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షులు రాంబాబు మాట్లాడాతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా నిర్వహించే పశువైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇక్కుర్తి శ్రీనివాసరావు, గ్రామ సేవల జిల్లా కో ఆర్డినేటర్ తుమ్మల శ్రీనివాసరావు, ధారం నారాయణమూర్తి ,అసిస్టెంట్ డైరెక్టర్ టి.శంకరరావు ,వెటర్నరీ డాక్టర్ ఎం.రేచల్ దివ్య ,కె.తిరుమల తేజ ,ఎం.మహేష్ ,ఎం.కిరణ్ కో ఆర్డినేటర్లు కామేశ్వరావు, లక్ష్మణరావు,సుధారాణి తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించాలి




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు పంటపొలాల్లో తెగుళ్ల నివారణకు పంటల సస్యరక్షణకు తగుజాగ్రత్తలు తీసుకుని వ్యవసాయ యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగు బడి సాధించాలని కనిగిరి వ్యవసాయ సహాయ సంచాల కులు ఇ.వి.రమణ అన్నారు. మంగళవారం మండలంలోని చింతలపాలెం, కొండబోయినపల్లె గ్రామాల్లో పొలం పిలు స్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని వరి, మినుము, కంది తదితర పంటలను ఏడ ఏ,వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి విత్తనశుద్ధి గురిం చి తెగుళ్ల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు పంటల్లో అధికదిగుబడి పొందడానికి చేయవలసిన చర్యలు గురించి వివరించి సకాలంలో తెగుళ్లను గుర్తించి మందు పిచి కారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఇ.వి. రమణ, మండల పశువైద్యాధికారి డాక్టర్ షేక్ మునీర్, మండల వ్యవసాయ అధికారి సంపత్ కుమార్, మండల ఉద్యాన అధికారి కుసుమ, ఏఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వెంకటరెడ్డి, శ్రీకాంత్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన పెంచుకోవాలి



రేపల్లే, మేజర్‌న్యూస్: రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్ విజయ్ బాబు అన్నారు.మంగళవారం రేపల్లె రూరల్ మండలం పోటు మెరక, కైతేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్ర మా న్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించుకోవాలని సూచించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పిం చారు. అలాగే సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగా హన కల్పించడం జరిగిందని తదుపరి పంట పొలాలను వ్యవసాయ అధికారి పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల టిడిపి అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, గ్రామ వి ఏఏలు అజయ్, గోపి, విక్రమ్, సాయి, అభ్యుదయ రైతు లు పాల్గొన్నారు.

## పంటలకు భీమా చేయించుకోవాలి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని రైతులు ప్రస్తుత రబీ సీజన్లో పంటలు సాగు చేసే రైతులందరు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంలో నిర్నిత ప్రీమియం చెల్లించి సభ్యులుగా చేరాలని మండల వ్యవసాయధికారి లక్ష్మి నారాయణ తెలిపారు. మంగళవారం ఆరవెల్లిపాడు తెల్లపాడు గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు పంటల భీమా పథకం గురించి వివరించారు. అననుకూల వాతావరణ పరిస్థితులలో రైతులు సాగు చేసిన పంట నష్టపోతే భీమా వర్తిస్తుందని తెలిపారు. పప్పు శనగ, మినుములు, జొన్న, ఎర్ర మిరప, మొక్క జొన్న పంటలకు భీమా చేసుకొనేందుకు డిశంబర్ 15వ చివరి తేదీ వరి పంటకి డిసెంబర్ 31వరకు చెలించుకోవచ్చు అని తెలిపారు. రైతులు రబీ పంట కాలంలో సాగు చేసిన పంటలకు మాత్రమే ప్రీమియం చెల్లించాలని కోరారు. ప్రీమియం చెల్లించిన పంటలను ఖచ్చితంగా ఈ పంటలో నమోదు చేయించాకోవాలని కోరారు. అనంతరం రైతులు ఖరీఫ్ పంట కాలంలో పంటనమోదు చేయించుకున్న ఈ పంట నమోదు ధ్రువీకరణపత్రాలని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు కే.ధన్ రాజ్, జూనియర్ వెటర్నరీ అధికారి భూలక్ష్మి పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి



దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలో నిచిన్న గుడిపాడు గ్రామనికి గత కొంత కాలంగా సాగర్ నీరు రాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలోని నీళ్లట్యాంక్‌కు నీరు రాకపోవడంతో ట్యాంక్ నిండా పిచ్చిచెట్లు అలుక పోయాయి. శిధిలా వస్థకు చేరింది. సాగర్ నీళ్ళు రాకపోవ డంతో ఫ్లోరిన్ నీళ్ళు తాగడం వల్ల కాళ్ళ నొప్పులు ఒళ్ళు నొప్పులు ఎక్కువగా ఉం టున్నాయి అని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి గ్రామానికి సాగారు. నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వం రాయితీలతో మత్స్యకారులకు సామగ్రి పంపిణీ



నగరం, మేజర్‌న్యూస్: ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ చట్టం, 1995 ప్రకారం యానాది, మత్స్యకారులకు ప్రభుత్వం అందించే రాయితీలు వారి జీవనోపాధికి ఎంతో ఉపయోగపడుతుందని నిజాంపట్నం మత్స్యశాఖ ఎడి సైదానాయక్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మీసాలవారిపాలెం యానాది మత్స్యకారులతో పరస్పరం మార్కెటింగ్ సొసైటీ ఏర్పాటుపై చర్చించేందుకు అవగాహన సమావేశం నిర్వహించారు. కాల్వలు, చెరువులు, నదుల్లో వేటచేసి చేపల వ్యాపారం చేసుకోవడానికి ద్విచక్రవాహనాలు, వలలు అందించేందుకు సంఘాలు ఏర్పాటు చేసికోవాలని కోరారు. అందుకు అవసరమైన వస్తుసామగ్రిని ఆయన అందజేశారు. కార్యక్రమంలో యానాది సంఘ నాయకులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు, చాకిచర్లలో 'పొలం పిలుస్తుంది'



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూరు, చాకిచర్ల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారిణి బి.జ్యోతి మాట్లాడుతూ నవంబర్ నెలలో మామిడి తోటల్లో పూత రావడానికి తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, యాజమాన్యం పద్ధతుల గురించి రైతులకు వివరిం చా రు. ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్, తైవాన్ స్ప్రేయర్, మినీ ట్రాక్టర్‌లపై 50 శాతం రాయితీకి అందుబాటులో ఉన్నాయని ఉద్యానవన శాఖాధికారిణి తెలిపారు. అలాగే వ్యవసా యాధికారిణి బి.తిరు మల జ్యోతి మాట్లాడుతూ వరి నారు మళ్ల యాజమాన్యం గురించి రైతులకు వివరించారు.

## ఎంటీఆర్ పెన్షన్ పంపిణీపై సమావేశం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నవంబర్ 1వ తేదీన పంచాల్సిన పెన్షన్ పంపిణీపై ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్ సమావేశం నిర్వహించారు ఈ నెల 30 తేదీన పెన్షన్ డబ్బులు డ్రా చేసుకొని ఒకటి నాటికి అన్ని పెన్షన్ పంపిణీ చేయాలనీ లాగిన్‌ని ఉదయం 6 గంటలకు లాగిన్ చెయ్యాలని అన్నారు. అనంతరం ఈపిఓ ఆర్డీ సుకుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ట్యాంక్‌లు, కాలువలు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎపిడి భాస్కర రావు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకంలో ఇంకుడు గుంతలు, బోర్ రీఛార్జ్, హార్టీకల్చర్ మొక్కలను, గోకుల షెడ్లను సత్వరమే నిర్మించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కొండయ్య, ఎఓ బుర్రి చంద్రశేఖర్, మండల సచివాలయ సిబ్బంది, విఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, టిఏలు, ఫీల్డ్ ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

## పట్టబద్రుల ఓట్లు నమోదు కార్యక్రమం చేపడుతున్న బొమ్మిడి రామకృష్ణ



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల లో భాగంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మరియు వారి సోదరుడు శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం టిడిపి సీనియర్ నాయకుడు బొమ్మిడి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ప్రొఫెషనల్ వింగ్ ఇమ్రాన్ ఖాన్ మంగళవారం పట్టబద్రులు ఓటు హక్కు పొందేందుకు మండల కేంద్రమైన నిజాంపట్నం ఎస్సీ, బీసీ, గురుకుల పాఠశాలల మరియు నిజాంపట్నం వికాస్ పబ్లిక్ పాఠశాలలను సందర్శించి పట్టబద్రులైన టువంటి ఉపాధ్యాయు ఉపాధ్యాయణీలకు ఓటు హక్కు పొందేందుకు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాయుడు నరసింహుమూర్తి, బొమ్మిడి నాగరాజు, కాగిత జోషాప్, బొమ్మిడి వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన అవసరం



కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహనతో మెలగాలని శాంతి భద్రతలను కాపాడే పోలీసు సేవలను గుర్తుంచుకోవాలని సీఐ ఖాజావలి తెలిపారు. స్థానిక ఎమ్ఎన్ఎమ్ కళాశాలలో అమర వీరుల వారోత్సవాలలో భాగంగా అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న సైబర్, క్రైమ్ నేరాలపై విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీరామ్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కృష్ణాపురంలో రెవెన్యూ గ్రామసభ



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కృష్ణాపురం లో మంగళవారం రెవెన్యూ గ్రామ సభ జరిగింది. భూముల రీసర్వేలో జరిగిన లోటు పాట్లపై ఈ సభలో అధికారులు రైతుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. రైతుల నుంచి 18 ఫిర్యాదులు వచ్చాయని మండల తహశీల్దార్ వి.లావణ్య తెలిపారు.

# రేగులచెలకలో రైతుల దరఖాస్తులు స్వీకరణ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రేగులచెలక రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 224కు సంభందించి ఎంజాయ్మెంట్ సర్వేమీద మంగళవారం గ్రామసభ నిర్వహించారు.రేగులచెలక రెవెన్యూలో సుమారు 68 ఎకరాల భూమి బికెవి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నందు భూములు కోల్పోతున్న రైతులను గుర్తించడానికి వారంరోజులు ఎంజాయ్మెంట్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ డి.మంజునాథరెడ్డి సర్వేనెంబర్ 224కు సంభందించిన రైతు ల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు తమ పూర్తి ఆధారాలను సమర్పించాలని పరిశీలించి నిర్ణయం తీసుకుని మరొకసారి గ్రామసభ నిర్వహించి భూములకు రైతులకు నష్టపరిహారం గురించి



ఉన్నతాధికారులకు నివేదిక అందజేస్తామని రైతులు పూర్తి ఆధారాలు సమర్పించాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మంజునాథరెడ్డి, సర్పంచ్ బత్తుల కృష్ణకుమారి రమణయ్య(వెంకీ), వి.ఆర్.ఓ ఖాజారఫీ, రైతులు పాల్గొన్నారు.

# సతుకుపాడు, పచ్చవ గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: వ్యవసాయ అనుబంధ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని సత్తుకుపాడు పచ్చవ గ్రామాలలో పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం మండల వ్యవసాయ శాఖ అధికారి డి.యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమం కు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస ముఖ్యఅతిథిగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని ఉన్న ప్రతి మండలంలో ప్రతి మంగళవారం బుధవారం పొలం పిరుస్తుందని కార్యక్రమం చేపడుతున్నారా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పంట పొలాలలో సందర్శించి అక్కడికక్కడే శాస్త్రీయ సాంకేతిక సలహాలు సూచనలు రైతులకు చెప్పి వారి చైతన్యం పరచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్ర మం



లో జిల్లా ఉద్యాన అధికారి గోపీచంద్, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి సింగరాయకొండ నిర్మల కుమారి, ఉద్యా న శాఖ అధికారి ప్రత్యూష పశువైద్యాధికారికి శ్రావణ్య, జిల్లా వనువుల కేంద్రం సహాయ సంచాలకుల వెంకటరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు నవ్య పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు గ్రామంలో మంగళవారం గ్రామ సభ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ గ్రామ సభలో ముప్పలపాడు సిపిఐ గ్రామ పార్టీ కార్యదర్శి రాచూటి రామయ్య డిప్యూటీ తాహసీల్దార్ కిషోర్ కుమార్‌కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచూటి రామయ్య మాట్లాడుతూ గ్రామంలో ఉన్నటువంటి మిగులు భూములను పంచాలని సిపిఐ గ్రామ పార్టీ కార్యదర్శి రాచూటి రామయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ గ్రామంలో ఏళ్ల తరబడి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు, భూములు లేక చేసుకోవటానికి పనులు లేక అనేక ఇబ్బందులకు వారు గురవుతున్నారని ఆయన అన్నారు. కాబట్టి ప్రభుత్వ భూములను కుటుంబానికి రెండు ఎకరాల చొప్పున పంపిణీ చేయాలని సిపిఐ గ్రామ పార్టీ కార్యదర్శి



రాచూటి రామయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య, సిద్దయ్య, ధనలక్ష్మి, వెంకటయ్య రాజ్యం, తదితరులు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# కే.ఉప్పలపాడు, చిన్న వెంకన్నపాలెం గ్రామాలలో 'పొలం పిలుస్తుంది'

కొండేపి, మేజర్‌న్యూస్: మండలంలోని కే.ఉప్పలపాడు, చిన్న వెంకన్నపాలెం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ 25% సబ్సిడీతో శనగ విత్తనాలు పంపిణీ జరుగుతుందని విత్తనాలు కావలసిన రైతులు రైతు సేవా కేంద్రం నందు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. రబి 2024-25 సీజన్‌లో పంటలు పండిస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా సెనగ, మిరప, వరి పంటలు వేయదలచిన రైతులు తప్పనిసరిగా పంట బీమా కట్టుకోవాలని తెలియజేశారు. వెటర్నరీ డాక్టర్ పేరయ్య మాట్లాడుతూ పశువులకు భీమా పథకం కింద 398 రూపాయలు కట్టిన మూడు సంవత్సరాలకు రూ.30వేలు బీమా వర్తిస్తుందని అదేవిధంగా గొర్రెలు, మేకలలో డీవార్మింగ్ కార్యక్రమం ఈనెల 31వ తేదీ నుండి నిర్వహించనున్నట్లు ఆయన తెలి



యజేశారు. ఎస్ఎస్ఎస్ ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించిన ఆడదూడలు మాత్రమే పుడతాయని దీనికోసం 500 రూపాయలు చెల్లించిన రెండుసార్లు ఎద ఇంజక్షన్ వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు పశు సంవర్ధక శాఖ సహాయకులు, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ విద్యార్థులకు సూచనలు

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: సమాజంలో జరుగుతున్న ఈవ్ టీజింగ్ సైబర్ నేరాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని ఎస్సై కేకే తిరుపతిరావు విద్యార్థులకు సూచించారు. మండల కేంద్రమైన నిజాంపట్నం ఐటిఐ కళాశాలను మంగళవారం సందర్శించి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ తూషార్ డూడి ఆదేశాల మేరకు విద్యార్థులతో సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైకుల మీద ప్రయాణం చేసే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి అన్నారు. మరియు రోడ్డు



ప్రమాదాల నివారణ సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## నిమ్మలో వచ్చు తెగుళ్లను గుర్తించాలి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పాళ్ళ పాడు గ్రామంలో మంగళవారం ఉద్యానశాఖ అధికారిణి ఎం.అంజలీబాయి ఆధ్వర్యంలో నిమ్మ తోటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ నిమ్మ పాత తోటల పునరుద్ధీకరణం గురించి వివరించి తగు సలహాలు, సూచనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన సహాయకురాలు దేవి రెడ్డి శారద, రైతులు పాల్గొన్నారు.

## షాపులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గ్రామాలలోని షాపులలో మరియు ఖరీదైన వస్తువులు చోరీకి గురి కాకుండా అన్ని రకాల షాపులలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకో వాలని నిజాంపట్నం ఎస్సై కేకే తిరుపతిరావు షాప్‌ల యజమానులకు సూచించారు. మంగళవారం మండల కేంద్రమైన నిజాంపట్నంలో మెయిన్ బజార్ లోని ఆయన సందర్శించి కిరా ణా మార్చా ంట్ అసోసియేషన్ యూని యన్ వారితో మాట్లాడారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల ముందు బైకులను ఎక్కడపడితే అక్కడ పెట్టరాదని ట్రాఫిక్కు అంతరాయం మరియు నిత్యవసర సరుకులు కొనుగోలుకు చేసే వారికి ఇబ్బందికరంగా ఉంటుందన్నారు.

## పిజిఆర్ఎస్ అర్జీలు పునరావృతం కాకుండా చూడాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్ అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ జయలక్ష్మి చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం రాజధాని నుంచి ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి హాజరయ్యారు.పీజీఆర్ఎస్‌లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జయలక్ష్మి అన్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని ఆమె సూచించారు. శాసనసభ్యులకు కూడా పిజిఆర్ఎస్ కు ప్రత్యేక లాగిన్ లు ఏర్పాటు చేశామ న్నారు. ప్రజలు తమ సమస్యలను శాసనసభ్యుల దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలు అందజేస్తే వాటిని ఆన్ లైన్ లో నిక్షిప్తం చేయాలన్నారు. నమోదయ్యే ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలన్నారు. చుక్కల భూమి సమస్యలు పరిష్కరించాలన్నారు. నీటి తీరువా పన్ను వసూలుపై తహసిల్దార్లు దృష్టి సారించాలన్నారు. అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.